## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:26 | మంగళవారం అక్టోబర్ 13, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## మోదీజీ. మీ వాళ్లు 200మంది మాతో టచ్‌లో: రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

- రాహుల్ గాంధీ డిమాండ్లు.. సీఈసీ రాజీనామాకు పట్టు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని రాహుల్ డిమాండ్.
- ఢిల్లీని జైలుగా మార్చారంటూ కేంద్రంపై విమర్శలు.
- సీజేఐ అపాయింట్‌మెంట్ నిరాకరణపై ప్రశ్నలు.
- ఎన్నికల అక్రమాలపై సుప్రీంకోర్టుకు ర్యాలీగా వెళ్తామని వెల్లడి.
- జ్ఞానేశ్ కుమార్‌పై సుప్రీంలో పిటిషన్ వేస్తామని ప్రకటన.
- ఢిల్లీలో 30 వేల మంది పోలీసుల మోహరింపుపై అభ్యంతరం.



2లో

## విపక్షాల మార్చ్‌ను అడ్డుకున్న పోలీసులు..

రాహుల్ తరపున సుప్రీంలో పిటిషన్



- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు ఇండియా కూటమి డిమాండ్.
- రాహుల్ గాంధీ నేతృత్వంలో 'మార్చ్ ఫర్ డెమోక్రసీ' ర్యాలీ.
- ర్యాలీలో ప్రియాంక గాంధీ, ఖర్గే, అఖిలేశ్, రేవంత్‌రెడ్డి తదితరుల పాల్గొనడం.
- భగవాన్ దాస్ రోడ్డు వద్ద బారికేడ్లతో నేతలను అడ్డుకున్న పోలీసులు.

2లో

## రియాద్ విమానాశ్రయంపై క్షిపణిదాడి

కామారెడ్డి వాసికి తీవ్ర గాయాలు



2లో

## చిన్నారి హత్య..

### డీసీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత



సికింద్రాబాద్: బొల్లారంలో హత్యకు గురైన చిన్నారి మోజెస్ అరేలియా (5)బంధువుల ఆందోళనతో డీసీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. చిన్నారిని చంపిన నిందితుడు విక్రమ్‌ను తమకు అప్పగించాలని బంధువులు డిమాండ్ చేశారు. నిందితుడి వెంటనే బహిరంగంగా ఉరి తీయాలని విల్లా ఆర్కిడ్ గేటెడ్ కమ్యూనిటీ వాసులు నినాదాలు చేశారు. పోలీస్‌స్టేషన్‌లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించిన ఆందోళనకారులను పోలీసులు అడ్డుకున్నారు. డబ్బు కోసం ఐదేళ్ల చిన్నారి మోజెస్‌ను.. సెక్యూరిటీ గార్డ్ విక్రమ్ దారుణంగా హత్య చేసిన సంగతి తెలిసిందే. క్లబ్‌హౌస్ దగ్గర ఉన్న చిన్నారిని సెల్లార్‌లోకి తీసుకెళ్లి... కాళ్లు, చేతులు కట్టేసి, శరీరానికి పెద్ద రాయి కట్టి నీటి సంపులో పడేశాడు. చిన్నారి చనిపోయిందని నిర్ధారించుకుని..రాత్రి 7.30 గంటల సమయంలో సెల్లార్ నుంచి ఒక్కడే బయటకు వచ్చి సెక్యూరిటీ సిబ్బందితో మాట్లాడి వెళ్లిపోయాడు.

## భాజపా వ్యతిరేకుల ఓట్లు తొలగించడమే లక్ష్యం: రేవంత్‌రెడ్డి




- SIRతో ప్రజల ఓట్లు తొలగిస్తున్నారని సీఎం ఆరోపణ.
- ఎన్నికల కమిషన్‌ను మోదీ ప్రభుత్వం వాడుకుంటోందని విమర్శ.
- భాజపా వ్యతిరేకుల ఓట్లు తొలగించాలని సీఈసీకి టాస్క్ ఇచ్చారని వ్యాఖ్య.
- యువత, నిరుద్యోగులు, పేదల ఓట్లే లక్ష్యమని ఆరోపణ.
- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శ.
- జనాభా పెరుగుతుంటే ఓటర్ల సంఖ్య ఎందుకు తగ్గిందని ప్రశ్న.
- SIR జరిగిన రాష్ట్రాల్లో భాజపా గెలిచిందని వ్యాఖ్యానించిన సీఎం.

ఢిల్లీ: రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఓటు హక్కు కల్పించడానికి SIR చేపట్టారని సీఎం పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజల ఓట్లను తొలగించడానికే దీనిని వినియోగిస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో సీఎం మీడియాతో మాట్లాడారు. "మోదీ తన అధికారం నిలబెట్టుకునేందుకు గతంలో ఈడీ, సీబీఐ, ఇన్‌కమ్‌ట్యాక్స్ విభాగాలను వాడుకున్నారు. ఇప్పుడు వాటితో పని జరగడం లేదని.. ఎన్నికల కమిషన్‌ను వినియోగించుకుంటున్నారు. భాజపా వ్యతిరేకుల ఓట్లు తొలగించేందుకు ప్రస్తుతం SIRను తెచ్చారు. తమ వ్యతిరేకుల ఓట్లు తొలగించాలని సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు టాస్క్ ఇచ్చారు. ప్రధానంగా భాజపాను వ్యతిరేకించేది.. యువత, నిరుద్యోగులు, పేదలు. వీరి ఓట్లను తొలగించాలని జ్ఞానేశ్‌కుమార్ చూస్తున్నారు. సీఈసీలో తప్పులు జరిగాయని మిగతా ఇద్దరు ఈసీలు వ్యతిరేకించారు. జ్ఞానేశ్‌కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని తేలింది. అలాంటి అధికారిని తొలగించేందుకు మోదీకి అభ్యంతరం ఏమిటి?""సర్ ప్రక్రియ జరగని రాష్ట్రాల్లో భాజపా ఓడిపోయింది. ఈ ప్రక్రియ జరిగిన బిహార్, బెంగాల్‌లో భాజపా గెలిచింది. దేశంలో జనాభా పెరుగుతుంటే ఓటర్ల సంఖ్య కూడా పెరగాలి కదా.. మరి ఎందుకు తగ్గింది?" అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

## తిరుపతిలో రూ.3,222 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం



- సీఎం చంద్రబాబు వర్చువల్‌గా అభివృద్ధి పనులకు శంకుస్థాపన.
- భక్తుల కోసం ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్ నిర్మాణం.
- నాలుగు బ్లాకుల్లో 2,700 గదులు.. రోజుకు 15 వేల మందికి వసతి.
- రూ.486 కోట్లతో 4 పిలిగ్రిమ్ ఎమినిటీస్ కాంప్లెక్స్‌లు.
- రూ.311 కోట్లతో 4,500 వాహనాల పార్కింగ్ సదుపాయం.
- రూ.90 కోట్లతో 30 బస్‌బేలతో ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్.

- తితిదే ఉద్యోగుల కోసం నివాస లేఅవుట్ అభివృద్ధి.
- తిరుమలపై రద్దీ తగ్గించేందుకు తిరుపతిలో వసతుల విస్తరణ.

అమరావతి: తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రూ.3,222 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. శ్రీవారి భక్తులకు సౌకర్యాలు కల్పించేలా ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్, తితిదే ఉద్యోగుల సొంతింటి కల సాకారానికి నివాస లేఅవుట్ అభివృద్ధికి ఆయన శంకుస్థాపన చేశారు. టౌన్‌షిప్‌లో నాలుగు బ్లాకుల్లో 2,700 గదులు నిర్మించి.. రోజుకు 15 వేల మంది భక్తులకు వసతి సదుపాయాలు కల్పించనున్నారు. రూ.486 కోట్లతో నాలుగు పిలిగ్రిమ్ ఎమినిటీస్ కాంప్లెక్స్‌ల నిర్మాణం చేపట్టనున్నారు. రూ.311 కోట్లతో 4,500 వాహనాలు నిలిపే బహుళ అంతస్తుల పార్కింగ్ సదుపాయం, రూ.90 కోట్లతో 30 బస్‌బేలతో ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్ నిర్మాణానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. తిరుమల కొండపై రద్దీ తగ్గించేందుకు తిరుపతిలో వసతి సౌకర్యాలను విస్తరించనున్నారు. టౌన్‌షిప్‌లో అత్యవసర వైద్య సహాయ కేంద్రాలు, ఆధునిక భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు.

## నాంపల్లి ఏసీబీ కోర్టులో కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్

హైదరాబాద్: నాంపల్లి ఏసీబీ కోర్టులో బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు చేశారు. ఫార్ములా ఈ- కార్ రేసు కేసులో నిందితుల జాబితా నుంచి తన పేరు తొలగించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఏసీబీని న్యాయస్థానం ఆదేశించింది. డిశ్చార్జ్ పిటిషన్‌పై ఈనెల 30న విచారణ చేపడతామని పేర్కొంది. ఈ కేసులో కేటీఆర్ ఏ1గా ఉన్న సంగతి తెలిసిందే.



## బీరు ఫ్యాక్టరీలపై ఉన్న ప్రేమ.. కోట్ల మంది ప్రజలపై లేదు:




- విద్యుత్ కోతలకు సీఎం రేవంత్‌రెడ్డి వైఫల్యమే కారణమని విమర్శ.
- కాంగ్రెస్ ప్రభుత్వంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణ.
- దేవాదుల, కల్వకుర్తి ప్రాజెక్టుల నుంచి నీటిని లిఫ్ట్ చేయలేదని విమర్శ.
- మరమ్మతుల పేరుతో సింగూరు ప్రాజెక్టు నుంచి 29 టీఎంసీల నీటిని ఖాళీ చేశారని వ్యాఖ్య.
- ప్రస్తుతం సింగూరులో 3 టీఎంసీలే ఉన్నాయని వెల్లడి.

2లో

# సంపాదకీయం

## విశ్వనాథ విస్తృతిని తెలిపే చిన్న కథలు

'వేయిపడగలు' వంటి మహా కృతిని రచించిన కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ విశ్వరూపాన్ని అచ్చులో రెండు మూడు పేజీలు మాత్రమే ఉండే కథలలోనూ చూడవచ్చు. 'చిన్న కథలు' పేరుతోనే వెలువడిన సంకలనంలో 31 కథలు కనిపిస్తాయి. లోతైన భావాన్నీ, శాశ్వత సత్యాలనూ అందించడానికి కథానిక కూడా అనువైనదేనని కవిసమ్రాట్ నిరూపించారు. చరిత్ర, సామాజిక పరిణామాలు, స్త్రీపురుష సంబంధాలే కాదు, 'ఇంకొక విధం'గా ఉండే పురుష పురుష సంబంధాలను కూడా ఆయన గమనించారు.

సంస్కరణవాదం చాలా సందర్భాలలో సంస్కర్తల చేతిలోనే భంగపడిందని చెప్పేందుకు ఎన్నో దృష్టాంతాలు కనిపిస్తాయి. జాలీ దయల గురించి ఉపన్యాసాలు దంచేవారు ఆచరణలో వాటికి కాస్త దూరంగానే ఉంటారని చెప్పినా అతిశయోక్తి కాదు. ఆ విషయంలో సిద్ధాంతం, ఆచరణ రైలు పట్టాల వంటివి. ఎక్కడా కలియలేవు. మనుషులలోని ఈ భేషజాలను, దంద్వ వైఖరిని అత్యంత లాఘవంగా చిత్రించిన కథ 'మాక్లీదుర్గంలో కుక్క'. గుంతకల్లు--బెంగళూరు మార్గంలో ఉన్న చిన్న రైల్వేస్టేషన్ మాక్లీదుర్గం. అక్కడే బతుకుతూ ఉంటుంది ఓ మగ ఊరకుక్క. బెంగళూరు వెళుతున్న ఓ 'పెద్దమనిషి' ఆ స్టేషన్‌లో దిగాడు. వెంట ఒక ఆడ సీమకుక్క ఉంది. ఊరకుక్కకీ, సీమకుక్కకీ 'ప్రథమ దర్శనంలోనే ప్రణయం' ఏర్పడింది. సీమకుక్కను కటకటాలకు కట్టేసి, పెద్దమనిషి సామగ్రి తూకం వేయించడం పనికి దేనికో లోపలికి వెళ్లాడు. స్టేషన్ మాస్టర్ చదువుకున్నవాడు కావడంతో ఆ పెద్దమనిషితో సిద్ధాంత రాద్ధాంత చర్చకు దిగాడు. విషయం-- వర్ణ వ్యవస్థ. స్టేషన్ మాస్టర్ ఉండాలంటాడు.

పెద్దమనిషి దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తాడు. పతాక సన్నివేశంలో 'అయితే మీరు వర్ణ వ్యవస్థను తీసిపారవేయాలి అంటారా?' అన్నాడు స్టేషన్‌మాస్టర్. పెద్దమనిషి ఎలాంటి శషభిషలు లేకుండా 'తీసివెయ్యాలంటాను. ఈ వ్యవస్థ మూలంగా అనేక భేదాలేర్పడుతున్నవి. కొందరనవసరంగా తాము గొప్పవాళ్లమనుకుంటున్నారు. తక్కువ కులాల మీద అధికారం చెలాయిస్తున్నారు. వర్ణాంతర భోజనములూ, వివాహములు జరగవలె. అప్పుడే దేశానికి ముక్తి' అంటూ ప్రకటించాడు. ఇంకో అడుగు ముందుకు వేసి, 'మనవాళ్లు (పెద్దలు) సంఘానికి చేసిన ద్రోహం అంతా ఇంతా కాదు' అని ముక్తాయించి బయటకు వచ్చాడు. అక్కడి దృశ్యం ఏమిటి? సీమకుక్క ఊరకుక్కను కలుసుకున్నది. సీమకుక్క 'వర్గభేదం' మరచిపోయినందుకు అప్పటిదాకా అంతా సమానమని ఘోషించిన పెద్దమనిషి ఆనందించలేదు. సరికదా, పట్టలేనంత ఆగ్రహంతో తన దగ్గరున్న కర్రతో ఊరకుక్కని చావగొట్టాడు. సీమకుక్కకి నాలుగు మాత్రమే వడ్డించాడు. తన తోలుపెట్టె తెరిచి తువాళ్లు, సబ్బు తీసి వెంటనే అభ్యంగనం చేయించాడు. విషయం ఏమిటంటే, తన 'జాతిగల' సీమకుక్క రుతువుకు వచ్చింది. తగిన జంటను చూద్దామని కుక్కతో సహా ఆయన బెంగళూరు వెళుతున్నాడు. మధ్యలో ఈ సంకరం జరిగిపోయింది. దాని బొచ్చు, కుచ్చుతోక, ముఖం మీద మచ్చ చూశాక, అది పిల్లలు పెడితే తనకి ఒకటి ఇమ్మని స్టేషన్‌మాస్టర్ కోరాడు. దీనికి కొనసాగింపు-- ఇద్దరు విద్యార్థుల సంభాషణ. స్టేషన్‌లో ఉన్న మిఠాయి దుకాణంలో ఏదో కొని, తింటూ మాట్లాడుకుంటూ ఉంటారు. ఎవరికీ దయాదాక్షిణ్యాలు లేవన్నది వారు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇంతలో ఆ ఊరకుక్క వాళ్ల దగ్గరికి వచ్చి తోక ఊపుతుంది.

కాస్తయినా విదిలించలేదు సరికదా, ఒకడు బూటు కాలితో డొక్కలో తన్నాడు. తల్లిడిల్లిపోయింది కుక్క. అదే మిఠాయి దుకాణం వాడు పడేసినదేదో తిని కుక్క జబ్బు పడిపోయింది. నెల్లాళ్లకి ఒకసారి మాత్రమే మార్చే నూనెలో తయారై వచ్చిన మిఠాయి అది. పైగా ఈసారి ఈ దౌర్భాగ్యపు ఊరకుక్క కనిపిస్తే నరికి చంపేయాలని ప్రతిన పూనిన పెద్దమనిషి ఆశ నెరవేరకుండా చనిపోయింది కూడా. కొన్నాళ్లకి మళ్లీ పెద్దమనిషి ఆ స్టేషన్‌లో దిగాడు. కుక్కని బెంగళూరు తీసుకుపోయాడు కానీ, అది అవతలి జాతికుక్కతో కలయికకు అంగీకరించలేదు. పైగా 'మీ కుక్క' తన కుక్కను పాడు చేసిందని, ఫలితంగా రెండు పిల్లలు పుట్టాయని, వాటికి ఊరకుక్కల పోలికే దాపురించిందని వాపోయాడు. ఒక పిల్ల చచ్చిపోయింది. రెండో దానిని స్టేషన్ మాస్టర్‌కి ఇచ్చి వదిలించుకున్నాడు. కానీ దీనికి తీవ్రమైన మనుష ద్వేషం. తండ్రి మాదిరిగానే అది స్టేషన్‌లోనే బతుకుతూ ఉంటుంది. సిద్ధాంతాల రాద్ధాంతాలతో ఊకదంపుడు మాటలు మాట్లాడేవాళ్లంటే మరీ కోపం. ఇలా ముగించారు కథ. సున్నిత హాస్యంతో నడిచే ఈ కథలో మిఠాయి దుకాణం వర్ణనలు, నెలకోసారి మాత్రమే మార్చే నూనెతో చేసిన వంటకాల గురించి విశ్వనాథ రమణీయంగా చెప్పారు. అన్నట్టు ఈ దుకాణం మీద కూడా కొత్త ఊరకుక్కకి అసహ్యం. ఎందుకంటే అందులోవి తినే తన తండ్రి కుక్క తీసుకుని తీసుకుని పోయింది. ఈ కథను 1936లో రచించారు.

విశ్వనాథ వారి ప్రాపంచిక దృష్టికి, విప్లవాల పేరిట సముద్రపు కెరటాల మాదిరిగా ఎగసి, ఊహకు అందనంత అసబద్ధంగా విప్లవ ఫలితాలు ఛిద్రమవుతాయో గమనించారని చెప్పడానికి ఉదాహరణ 'సప్తాశ్వము' కథ. ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన కొన్ని ప్రపంచ దేశాల విప్లవ గమనాలను విశ్వనాథ ఒక దుఃఖంతో చిత్రించారనిపిస్తుంది. కొందరు కలసి ఒక విప్లవం తెచ్చారు. కొన్ని కారణాలతో డామట్ అనే విప్లవనేతను వారిలోనే ఎవరో హత్య చేశారు. అందుకు ఏడుగురిని బాధ్యులను చేసి మరణదండన విధించారు. వీరే ఒక్కొక్కరు విప్లవ పంథాలలోని శూన్యాన్నీ, ఆధిపత్య ధోరణులనీ, చంపడం కొనసాగిస్తేనే విప్లవానికి మనుగడ పేరుతో ఆ క్షణపు విజేతలు తీర్చుకునే రక్తదాహాన్నీ వివరించి చెబుతారు. ఇవాళ మీరు అధికారం హస్తగతం చేసుకున్నారు కాబట్టి మమ్మల్ని బోను ఎక్కించారు. నిన్న మనమంతా కలసి అధికారంలో ఉన్నప్పుడు కొందరికి ఉరి బిగించాం. రేపు వేరొకరు మీకు ఇలాంటి ముగింపే రాస్తారు అని శపిస్తారు. ఇలాంటి పరిణామాలనూ, విప్లవ ఫలితాలనూ సమీప గతంలోనే మనం గమనించాం. ఇది తెలుగు కథలలోనే ఒక విశిష్ట ప్రయోగమనిపిస్తుంది.

ఇరవయ్ దశకంలో రాసిన 'ఇంకొక విధము' విశ్వనాథ సునిశిత రచనా సామర్థ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. స్వలింగ సంపర్కులు, మనో విజ్ఞానశాస్త్రం వంటి పదాలు పెద్దగా ప్రాచుర్యం పొందని కాలంలో ఆయన స్వలింగ సంపర్కం మీద విశిష్టమైన కథను అందించారు. అచ్చులో రెండు పేజీలు కూడా పూర్తిగా ఉండని ఈ కథ చాలా పెద్ద కాన్వాస్‌ను ఇముడ్చుకుని కనిపిస్తుంది. ముప్పయ్ ఏళ్ల గోపీనాథుడు, పదిహేనేళ్ల మలయగిరి మధ్య 'ఇంకొక విధం' అనదగిన బంధానికి విశ్వనాథ అక్షరరూపం ఇచ్చారు. ఈ ఇద్దరూ రంగస్థల నటులు. ఇరువురికి దేహములు మాత్రమే రెండు అన్నారు రచయిత. పారిజాతాపహరణ నాటకం ప్రదర్శించాలి. గోపీనాథుడు కృష్ణుడు. మలయగిరి సత్యభామ. కానీ మలయగిరి విఫలమవుతాడనే అనుకున్నాడు గోపీనాథుడు. కానీ వారి నటన గురించి ఎవరి నోట విన్నా ఒక్కటే మాట, 'భార్యాభర్తల అనురాగం మాదిరిగానే ఉన్నది.' ఈ ముగింపు కోసం విశ్వనాథ కథనాన్ని, అంటే ఆ ఇద్దరి మధ్య విచిత్ర బంధాన్ని చాలా గొప్పగా చిత్రించారు.

స్త్రీపురుష సంబంధాన్ని విశ్వనాథ సమదృష్టితోనే చూశారు. దానిని నిరూపించేదే 'భావనాసిద్ధి' (1923) కథ. భర్త వస్తే లేచి నిలబడనక్కరలేదనే చెప్పగలిగిన లక్ష్మణస్వామి భార్య ఊర్మిళ. తాను లక్ష్మణస్వామి కంటే చక్కని దానినని ఆమె నమ్మకం.

# చిన్నారి హత్య.. డీసీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి

### హత్య చేసింది విక్రమ్ ఒక్కడే: సీపీ సుమతి

సెల్‌ఫోన్ సిగ్నల్స్, సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించినట్లు సీపీ సుమతి మీడియాకు వెల్లడించారు. "నిందితుడి కోసం 10 బృందాలు గాలించాయి. క్లబ్‌హౌస్ సెల్లార్‌లోని సంపులో చిన్నారి మృతదేహాన్ని గుర్తించాం. సెక్యూరిటీ గార్డుగా పని చేసి.. మానేసిన విక్రమ్‌కుమార్‌ను అనుమానించాం. చిన్నారిని కిడ్నాప్ చేసి రూ.20 లక్షలు డిమాండ్ చేయాలని విక్రమ్ భావించాడు. చిన్న కుటుంబం, ధనిక కుటుంబం కాబట్టి డబ్బులు ఇస్తారని అనుకున్నాడు. చిన్నారిని బయటకు తీసుకెళ్లే అవకాశం లేదు కాబట్టి ముందే చంపేశాడు. హత్యలో మరెవరికీ ప్రమేయం లేదు. విక్రమ్ కుమార్ ఒక్కడే చేశాడు. చిన్నారిని చంపి సంపులో వేశాకే డబ్బుల కోసం తల్లిదండ్రులకు ఫోన్ చేశాడు" అని డీసీపీ సుమతి వెల్లడించారు.

# బీరు ఫ్యాక్టరీలపై ఉన్న ప్రేమ..

## కోట్ల మంది ప్రజలపై లేదు: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి వైఫల్యం వల్లే రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఏర్పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు (ఝుతీఅంష్ట్ర ఝుశీ) విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కారణంగా రైతులు ఇబ్బందిపడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్ మీడియాతో మాట్లాడారు."రైతుల కంటే ముఖ్యమైన అంశం ప్రభుత్వానికి ఏమి ఉంటుంది..? దేవాదుల, కల్వకుర్తిలో నీళ్లు లిఫ్ట్ చేసి ఉంటే కరవే ఉండేది కాదు. ఎల్‌నినో ఉందని ముందే తెలిసినా.. నీళ్లు లిఫ్ట్ చేసి పెట్టుకోలేదు. సింగూరు ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తామని 29 టీఎంసీలు ఖాళీ చేశారు. పనులు చేయకుండా ప్రాజెక్టును వదిలేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు తాగునీరు ఎలా? కోట్ల మందికి తాగునీరిచ్చే ఈ ప్రాజక్టు పట్ల ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారు? ప్రస్తుతం సింగూరు ప్రాజెక్టులో 3 టీఎంసీలే ఉన్నా.. బీరు ఫ్యాక్టరీలకు నీళ్లిస్తున్నారు. బీరు ఫ్యాక్టరీలపై ఉన్న ప్రేమ.. కోట్ల మంది ప్రజలపై లేదు. లిక్కర్ కంపెనీలకు నీటి కొరత రావొద్దని ఆబ్కారీ మంత్రి చెబుతున్నారు. తాగునీటిని బీరు కంపెనీలకు ఇస్తోన్న మిమ్మల్ని ఏం చేయాలి" అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# రియాద్ విమానాశ్రయంపై క్షిపణిదాడి.. కామారెడ్డి వాసికి తీవ్ర గాయాలు

మొదటిపేజీ తరువాయి

రియాద్: సౌదీ అరేబియాలోని రియాద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై శనివారం జరిగిన క్షిపణి దాడుల్లో కామారెడ్డికి చెందిన 36 ఏళ్ల షేక్ సయీద్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం ఆయన పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం. రియాద్‌లోని కింగ్ ఫహద్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఆస్పత్రిలో ఆయనకు చికిత్స కొనసాగుతోంది. కామారెడ్డిలోని సైనీ బాబా కాలనీకి చెందిన షేక్ సయీద్ సుమారు 12 ఏళ్లుగా సౌదీ అరేబియాలో ఉంటున్నాడు. కొన్నేళ్లుగా రియాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని స్టార్‌బక్స్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ దాడిలో 13 మందికిపైగా మృతి చెందగా.. దాదాపు 300 మందికి గాయాలైనట్లు తెలుస్తోంది.

# తామరపూల కోసం దిగి ఇద్దరు విద్యార్థుల మృతి



నాగులుప్పలపాడు: తామర పూల కోసం చెరువులో దిగి ఇద్దరు బాలురు మృతి చెందిన ఘటన ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన కొలకలూరి నిశాంత్(12), కండ్లగుంట నాగచైతన్య స్థానిక పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నారు. దసరా సెలవులు కావడంతో.. ఆడుకుంటూ చెరువు వద్దకు వెళ్లారు. అక్కడ తామర పూల కోసం నీటిలో దిగారు. ప్రమాదవశాత్తూ మునిగిపోయి మృతి చెందారు. అటుగా వెళ్తున్న స్థానికులు చెరువులో చూడగా ఓ బాలుడి తల నీటిలో తేలుతూ కనిపించింది. వెంటనే చెరువులో దిగి అతడిని బయటకు తీయగా.. అతడి చేయి పట్టుకుని ఉన్న మరో బాలుడి మృతదేహం కూడా లభ్యమైంది. ఇద్దరి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# తిరుమల నవరాత్రి బ్రహ్మోత్సవాలు.. బంగారు తిరుచ్చిపై శ్రీవారి వైభవం

తిరుమల: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవం జరుగుతున్నాయి. సోమవారం ఉదయం బంగారు తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఉభయదేవేరులతో మాడవీధుల్లో బంగారు తిరుచ్చిపై మలయప్పస్వామిని ఊరేగించారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు పెద్దశేషవాహన సేవ ఉంటుంది. ఈనెల 16న శ్రీవారి గరుడ వాహనసేవను సాయంత్రం 6.30 గంటలకే భక్తుల సౌకర్యార్థం ప్రారంభించనున్నారు. దసరా సెలవుల నేపథ్యంలో భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉండటంతో.. అందుకు అనుగుణంగా తితిదే ఏర్పాట్లు చేస్తోంది.



# మోదీజీ.. మీ వాళ్లు 200మంది మాతో టచ్‌లో: రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండును మరింత బలంగా వినిపించేందుకు కాంగ్రెస్ పార్టీ సోమవారం సుప్రీం కోర్టు వరకూ భారీ ర్యాలీకి తలపెట్టింది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ (ఝుష్ట్రబశ్రీ +ఝుఅనష్ట్రఱ) ప్రత్యేక మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించారు. నిరసనల వేళ దిల్లీని ఎందుకు జైలుగా మార్చారని ప్రశ్నించారు. 'ఓట్ల చోరీ' అంశాన్ని లేవనెత్తేందుకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అపాయింట్‌మెంట్ కోరినా అనుమతి లభించని విషయాన్ని ఆయన ప్రస్తావించారు. సీజేఐని ఎవరు నిర్దేశిస్తున్నారని అడిగారు.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నుంచి తనకు సందేశాలు వస్తున్నాయని రాహుల్ ఈ సందర్భంగా తెలిపారు. "ఆయన ఎంత ఒత్తిడిలో పనిచేస్తున్నారో మేం అర్థం చేసుకోగలం. ఇకనైనా అప్రూవర్‌గా మారి రాజీనామా చేయండి. అదే మీరు దేశానికి చేసే నిజమైన సేవ. అప్పుడు మేం క్షమిస్తాం" అని కాంగ్రెస్ ఎంపీ పేర్కొన్నారు.

రాహుల్ బృందానికి సీజేఐ అపాయింట్‌మెంట్ నిరాకరణ!

దిల్లీని జైలుగా మార్చారెందుకు..?

"భాజపా కు దేశ ప్రజల్లో 12 ఏళ్లుగా వ్యతిరేకత ఉంది. ఇప్పుడది ఒక స్పష్టమైన రూపం దాల్చుతోంది. కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనల వేళ దిల్లీలో ఒక భయానక వాతావరణాన్ని సృష్టించారు. నగర రోడ్లపై దాదాపు 30వేల మంది పోలీసులను మోహరించారు. దేశ రాజధానికి రాకుండా అడ్డుకుంటున్నారు. మొత్తం దిల్లీ ని కోటగా, జైలుగా మార్చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? ఆర్ఎస్ఎస్ గూండాలకు ఉన్న స్వేచ్ఛ.. యువతకు ఎందుకు లేదు? మహిళలపై భాజపా, ఆర్ఎస్ఎస్ గూండాలు దాడులు చేస్తున్నారు. ప్రస్తుత పరిణామాలతో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని మాకు తెలుసు. ఆయన రాజీనామా చేయాల్సిందే. అప్పటివరకు మేం వదిలిపెట్టబోం" అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

### సుప్రీంకు వెళ్తాం..

"దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని.. భారత ప్రధాన న్యాయమూర్తికి చెప్పాలని భావించాం. ఎన్నికల్లో జరుగుతున్న అక్రమాలను సీజేఐ దృష్టికి తీసుకెళ్లాలనుకున్నాం. అందుకోసమే ఆయన అపాయింట్‌మెంట్ కోరాం. కానీ, మా విజ్ఞప్తిని సీజేఐ తిరస్కరించారు. సుప్రీం కోర్టులో పిటిషన్ వేసుకోవాలని అన్నారు. అందుకే నేడు అత్యున్నత న్యాయస్థానం వరకు ర్యాలీగా వెళ్తున్నాం. జ్ఞానేశ్ కుమార్‌పై సుప్రీంలో పిటిషన్ వేస్తాం" అని రాహుల్ వెల్లడించారు.

"ప్రస్తుతం ప్రజలు, ప్రతిపక్షాలన్నీ ఒకవైపు ఉంటే.. మోదీ, అమిత్ షా, అజిత్ ధోబాల్, జ్ఞానేశ్ కుమార్, మోహన్ భాగవత్ మరోవైపు ఉన్నారు. వారు ప్రజాస్వామ్యాన్ని చంపేస్తున్నారు. మోదీకి నేను చెప్పేది ఒక్కటే.. మీ ప్రభుత్వంలోని 200 మంది అధికారులు మాతో టచ్‌లో ఉన్నారు. ఇది మోదీ-రాహుల్ మధ్య జరిగే యుద్ధం కాదు. దేశ యువత భవిష్యత్తు, రాజ్యాంగాన్ని రక్షించడం కోసం జరుగుతున్న పోరాటం. ఎన్నికల వ్యవస్థ ప్రక్షాళన జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది. ఆ ఐదుగురు నేరగాళ్లు న్యాయవిచారణ ఎదుర్కొనే వరకు వదిలిపెట్టేది లేదు" అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

# విపక్షాల మార్చ్‌ను అడ్డుకున్న పోలీసులు..

మొదటిపేజీ తరువాయి

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండును మరింత బలంగా వినిపిస్తూ సుప్రీంకోర్టు వరకు మార్చ్‌కు పిలుపునిచ్చింది విపక్ష ఇండియా కూటమి. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రతిపక్ష నేతలు ఈ ర్యాలీ చేపట్టారు. వీరి మార్చ్‌ను పోలీసులు అడ్డుకున్నారు.

'మార్చ్ ఫర్ డెమోక్రసీ' పేరుతో విపక్ష ఎంపీలు, నేతలు ఈ ర్యాలీ చేపట్టారు. ఓటు చోరీ అంశంతో పాటు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు లో స్వయంగా పిటిషన్ దాఖలు చేసేందుకు రాహుల్ బృందం బయల్దేరింది. విపక్ష నేతలు ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, తేజస్వీ యాదవ్, అఖిలేశ్ యాదవ్, సుప్రియా సూలే, సంజయ్ రౌత్, శశి థరూర్, సచిన్ పైలట్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ఇందులో పాల్గొన్నారు.

మోదీజీ.. మీ వాళ్లు 200మంది మాతో టచ్‌లో: రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

వీరికి మద్దతుగా వేలాది మంది కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. అయితే, భగవాన్ దాస్ రోడ్డు వద్ద బారికేడ్లు పెట్టి విపక్ష నేతలను నిలువరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఒకింత ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు..

మరోవైపు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో కాంగ్రెస్ పిటిషన్ దాఖలు చేసింది. రాహుల్ గాంధీ ర్యాలీలోనే ఆగిపోవడంతో న్యాయస్థానానికి రాలేకపోయారు. దీంతో ఆయన తరఫున న్యాయబృందమే పిటిషన్ దాఖలు చేసింది.

అంతకుముందు, 'ఓట్ల చోరీ' అంశాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌వద్ద లేవనెత్తాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఇందుకు సంబంధించి విజ్ఞాపన పత్రం సమర్పించేందుకు తమకు సమయం ఇవ్వాలని సీజేఐని అభ్యర్థించింది. అయితే, ఇందుకు సీజేఐ తిరస్కరించారు. న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న అంశాన్ని విపక్షాలతో చర్చిస్తే.. అది చట్టవిరుద్ధమే అవుతుందని జస్టిస్ సూర్యకాంత్ విపక్షాలకు లేఖ రాశారు.

# 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో శ్రీశైలం జలశయానికి స్థానం




శ్రీశైలం ఆలయం, సున్నిపెంట సర్కిల్: శ్రీశైలం జలాశయానికి అరుదైన గుర్తింపు లభించింది. శ్రీశైలం డ్యాం విశిష్టతలను లండన్‌కు చెందిన 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' సంస్థ గుర్తించింది. ఆ సంస్థ సౌత్ జోన్ జాయింట్ సెక్రటరీ ఇలియాజర్ సున్నిపెంట చేరుకుని జలవనరుల శాఖ, ఏపీ జెన్‌కో, ట్రాన్స్‌కో అధికారుల సమక్షంలో 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' సర్టిఫికెట్‌ను శ్రీశైలం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి అందజేశారు. ఈ ప్రాజెక్ట్‌కు ప్రపంచ స్థాయిలో గుర్తింపు వచ్చేలా కృషి చేసినందుకు సంస్థ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీశైలం ప్రాజెక్ట్ నిర్మాణం, నిర్మాణ శైలి, హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ జనరేషన్ విధానంతో పాటు 2009 వరదల్లో 25 లక్షల క్యూసెక్కుల వరదను డ్యాం తట్టుకోవడం వంటి అంశాలను 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' సంస్థ పరిగణలోకి తీసుకుందన్నారు. ఈ గుర్తింపుతో జలవనరులశాఖ అధికారులకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున, సీఎం చంద్రబాబు తరఫున వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# సమాచార హక్కు సామాన్యుడి వజ్రాయుధం

- 21 ఏళ్లు పూర్తి చేసుకున్న సమాచార హక్కు చట్టం
- నిబంధనలు బలంగా ఉన్నా అమలులోనే వైఫల్యం
- అప్పీళ్ల సత్వర పరిష్కారం, కమిషన్లలో ఖాళీల భర్తీ,
- కార్యకర్తలకు రక్షణ కల్పించాలి
- రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ జాతీయ అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్ డిమాండ్

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 12.దేవరకొండ. జిల్లా. నల్గొండ**

భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ సమాచారం అనేది అధికారుల సొంత ఆస్తి కాదు.. అది ప్రజల రాజ్యాంగబద్ధమైన హక్కు. ప్రజల పన్నులతో నడిచే ప్రభుత్వాల్లో 'మా డబ్బు మా లెక్క అని నిలదీసే సంపూర్ణ అధికారం ప్రతి పౌరుడికీ ఉంది అని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్ (ఎంటెక్) స్పష్టం చేశారు.

సమాచార హక్కు చట్టం--2005 అమలులోకి వచ్చి నేటితో (12 అక్టోబర్ 2026) విజయవంతంగా 21 సంవత్సరాలు పూర్తి చేసుకుని 22వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఉన్న పౌరులకు సమాచార హక్కు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

రాజ్యాంగ మూలాలు సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రం ఈ సందర్భంగా కేతావత్ బాబురామ్ నాయక్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలోని అధికరణ 19(1)(ఎ) కల్పించిన భావప్రకటన స్వేచ్ఛ, అధికరణ 21 కల్పించిన జీవించే హక్కుల నుంచే ఈ చట్టం రూపుదిద్దుకుందని వివరించారు. పాలనలో పారదర్శకత, సమాచారం తెలుసుకునే హక్కు లేకుండా భావప్రకటన స్వేచ్ఛకు పరిపూర్ణత ఉండదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసిందన్నారు. గ్రామాల్లోని రైతుల నుంచి నగరాల్లోని శ్రామికులు, విద్యార్థుల వరకు ప్రతి సామాన్యుడి చేతిలో ఇది అవినీతిని అడ్డుకునే రక్షణ కవచంగా నిలిచిందని పేర్కొన్నారు.

గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాలు, రెవెన్యూ, విద్యా, వైద్య, సంక్షేమ శాఖల్లో పనుల పరిపాలనా అనుమతులు, సాంకేతిక అనుమతులు, అంచనా వ్యయం, ఒప్పంద నిబంధనల వివరాలు, కొలతల పుస్తకాలు, బిల్లుల చెల్లింపుల ధ్రువీకరించిన ప్రతులను పౌరులు చట్టబద్ధంగా పొందవచ్చని చెప్పారు. తెలంగాణలో ధరణి, పహాణీలు, భూ రికార్డులు, మార్పిడి దరఖాస్తులు, విద్యార్థుల ఉపకార వేతనాలు, సంక్షేమ పథకాల పారదర్శకతలో ఈ చట్టం కీలకపాత్ర పోషిస్తోందని వివరించారు.

చట్టంలోని సమగ్ర నిబంధనలు -- పౌరుల చట్టపరమైన హక్కులు



చట్టంలోని కీలక నిబంధనలను ప్రస్తావిస్తూ ఆయన మాట్లాడుతూ సెక్షన్ 2(ఎఫ్), సెక్షన్ 2(జె)ల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లోని ఫైళ్లు, కాగితాలు, ఉత్తర్వులు, మెమోలు, ఒప్పందాలు, తనిఖీ నివేదికలను పౌరులు స్వయంగా పరిశీలించవచ్చని, పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి అధికారిక ముద్రతో కూడిన ధ్రువీకరించిన ప్రతులు పొందే పూర్తి అధికారం ప్రజలకు ఉందని తెలిపారు. సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వ శాఖలు బడ్జెట్లు, ఖర్చులు, పనుల అంచనాలు, సంక్షేమ పథకాల వివరాలను ప్రజలు అడగకముందే తమంతట తాముగా స్వచ్ఛందంగా అధికారిక అంతర్జాల వేదికల్లో, నోటీసు బోర్డులలో నిరంతరం వెల్లడించాల్సి ఉంటుందన్నారు. ?దరఖాస్తు విధానం గురించి వివరిస్తూ.. సెక్షన్ 6(1) ప్రకారం సామాన్యులు తెల్ల కాగితంపై సరళమైన భాషలో నేరుగా ప్రజా సమాచార అధికారికి దరఖాస్తు చేసుకోవచ్చని, పొరపాటున దరఖాస్తు వేరే కార్యాలయానికి వెళ్లినా సెక్షన్ 6(3) ప్రకారం 5 రోజుల్లోగా సరైన శాఖకు బదిలీ చేయాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని పేర్కొన్నారు. సెక్షన్ 7(1) ప్రకారం సాధారణ సమాచారాన్ని 30 రోజుల్లోగా, ప్రాణ రక్షణ లేదా వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన సమాచారమైతే 48 గంటల్లోగా అందించాలని గుర్తుచేశారు. సెక్షన్ 7(5) ప్రకారం తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలకు రుసుము మినహాయింపు ఉందని, నిర్ణీత 30 రోజుల గడువు దాటిన తర్వాత ఇచ్చే సమాచారాన్ని సెక్షన్ 7(6) ప్రకారం పూర్తిగా ఉచితంగానే అందించాలని స్పష్టం చేశారు. ఒకవేళ సమాచారంలో కొంత భాగం మినహాయింపులకు లోబడి ఉన్నా, సెక్షన్ 10 ప్రకారం మిగిలిన ప్రజా ప్రయోజన సమాచారాన్ని వేరు చేసి తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుందన్నారు. గడువులోగా సమాచారం రాకపోయినా లేదా అసంపూర్ణంగా ఇచ్చినా సెక్షన్ 19(1) కింద మొదటి అప్పీల్, సెక్షన్ 19(3) కింద సమాచార కమిషన్‌కు రెండో అప్పీల్ చేసుకోవచ్చని వివరించారు. ఉద్దేశపూర్వకంగా సమాచారం దాచినా, ఆలస్యం చేసినా సెక్షన్ 20 ప్రకారం బాధ్యులైన అధికారులపై రోజుకు రూ.250 చొప్పున గరిష్ఠంగా రూ.25,000 వరకు జరిమానా విధించే అధికారం కమిషన్‌కు ఉందని తెలిపారు.

## చట్టం అమలులో వైఫల్యాలు విచారణల్లో తీవ్ర జాప్యం

నిబంధనలు ఇంత పటిష్టంగా ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల చట్టం లక్ష్యం దెబ్బతింటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 30 రోజుల్లో రావాల్సిన సమాచారం కోసం ప్రజలు ఏళ్ల తరబడి మొదటి, రెండో అప్పీళ్ల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషన్లలో కమిషనర్ల ఖాళీలు పేరుకుపోవడం వల్ల వేల సంఖ్యలో కేసులు పెండింగ్‌లో పడిపోతున్నాయని చెప్పారు. సమాచారం సకాలంలో అందకపోతే ఆ సమాచార విలువ నశిస్తుందని హెచ్చరించారు. అంతేకాకుండా ప్రజా ప్రయోజనాల కోసం నిలదీసే సమాచార హక్కు కార్యకర్తలపై దాడులు, బెదిరింపులు పెరగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర విఘాతమని, రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధమని స్పష్టం చేశారు.

ప్రభుత్వాల ముందు సంస్థ 10 ప్రధాన డిమాండ్లు సమాచార హక్కు చట్టం సమర్థవంతంగా అమలయ్యేందుకు కేతావత్ బాబురామ్ నాయక్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కింది డిమాండ్లను ముందుంచారు:

పెండింగ్ కేసుల పరిష్కారం: కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషన్లలో పేరుకుపోయిన రెండో అప్పీళ్లు, ఫిర్యాదులను నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించాలి.

కమిషనర్ల ఖాళీల భర్తీ: సమాచార కమిషన్లలో ఖాళీగా ఉన్న కమిషనర్ల పోస్టులను వెంటనే భర్తీ చేసి, పూర్తిస్థాయి సిబ్బంది, సాంకేతిక వసతులు కల్పించాలి.

30 రోజుల గడువు పక్కా అమలు: సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజుల గడువులోగా నిర్దిష్ట సమాధానం ఇచ్చేలా అధికారులపై శాఖాపరమైన నిఘా పెట్టాలి.

సెక్షన్ 4 స్వచ్ఛంద అమలు: ప్రభుత్వ ఖర్చులు, పనుల ఒప్పందాలు, నిధుల వినియోగాన్ని అధికారిక అంతర్జాల వేదికల్లో, గ్రామసభల్లో ప్రజల ముందుంచాలి.జరిమానా నిబంధనల పెంపు: సెక్షన్ 20 జరిమానాను రోజుకు రూ.1,000కి, గరిష్ఠ పరిమితిని రూ.1 లక్షకు పెంచేలా చట్ట సవరణ చేయాలి.

ప్రతి 6 నెలలకు సమీక్షలు: జిల్లా, డివిజన్ స్థాయిలలో పెండింగ్ దరఖాస్తులపై కలెక్టర్ల ఆధ్వర్యంలో తప్పనిసరి సమీక్ష సమావేశాలు నిర్వహించాలి.

కార్యకర్తలకు చట్టబద్ధ రక్షణ: ప్రజా ప్రయోజనాల కోసం పనిచేసే సమాచార హక్కు కార్యకర్తలకు రక్షణ కల్పించే ప్రత్యేక భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

పాఠ్యాంశాల్లో చేర్చడం: పాఠశాలలు, కళాశాలల పాఠ్యప్రణాళికలో సమాచార హక్కు చట్టం, పౌర హక్కులను పాఠ్యాంశాలుగా చేర్చాలి.

అధికారులకు నిరంతర శిక్షణ: ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీల్ అధికారులకు చట్ట నిబంధనలపై క్రమం తప్పకుండా శిక్షణ ఇవ్వాలి

వార్షిక పనితీరు నివేదికలు ప్రతి శాఖ తమ సమాచార హక్కు దరఖాస్తులు, ఇచ్చిన సమాచారం, తిరస్కరణల వివరాలతో వార్షిక నివేదికలను పారదర్శకంగా ప్రచురించాలి

## ప్రశ్నించడం నేరం కాదు పౌరుడి హక్కు

"ప్రభుత్వ రికార్డులను ప్రశ్నించడం అధికారులను కించపరచడం కాదు; అది పరిపాలనను సంస్కరించే పౌర బాధ్యత. ప్రతి గ్రామంలో కనీసం నలుగురైనా సమాచార హక్కుపై అవగాహన ఉన్న పౌరులు తయారైనప్పుడే పాలనలో నిజమైన మార్పు వస్తుంది అని కేతావత్ బాబురామ్ నాయక్ పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాలు, రైతులు, బలహీన వర్గాల్లో చైతన్యాన్ని రగిలించేందుకు రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ నిరంతరం క్షేత్రస్థాయిలో పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు

మా డబ్బు మా లెక్క

# పులిమామిడి సీలింగ్ భూములపై బడాబాబుల కన్ను..

- కోట్ల విలువ చేసే పేదల భూముల్లో ఫామ్ ల్యాండ్స్ ఫామ్‌హౌజ్‌లు..
- పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం ..

**జన సముద్రం న్యూస్/మహేశ్వరం,రంగారెడ్డి జిల్లా**

కందుకూర్ మండలం పులిమామిడి రెవెన్యూలోని పెద్దమ్మతాండ గ్రామంలో సర్వేనెంబర్లు 74,75,77,లో కోట్ల విలువ చేసే సుమారు 30 ఎకరాల పేదల భూముల్లో కొంత మంది బడా బాబులు కెపిఆర్ ఫామ్‌వ్యాలీ, ఫామ్‌హౌజ్‌లు గెస్టు





హౌజ్‌ల పేరుతో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడం లేదు. స్థానిక నాయకుల అండతో సమీపంలోని సర్వేనెంబర్ 68 పట్టా భూమి గోడలను ధ్వంసం చేసి రాత్రి పూట టిప్పర్లు హిటాచిలతో పెద్ద ఎత్తున మట్టిని సీలింగ్ భూముల్లో కి తరలించి అక్రమ నిర్మాణాలు రోడ్లు వేస్తున్నారు.అక్రమ నిర్మాణాలు చేపడుతున్న పూర్ణచంద్రారెడ్డితో పాటు కె.సంతోష్,కె.మోహన్‌లపై కందుకూర్ పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పట్టాభూమి యజమానులు ఆరోపించారు.గత ప్రభుత్వాలు సర్వేనెంబర్ 74,75,77లోని 30ఎకరాల భూమిని నిరుపేదలైన ఎ.జంగయ్య జి,లక్ష్మమ్మ ,చాకలిభిక్షపతి నర్సిహ్మ, మహ్మద్‌సాబేర్, మోహినుద్దిన్, సలీమాబీ, భాగ్యమ్మ , బాల్‌రాజ్ , అడవియ్యతో పాటు మరి కొందరికి సీలింగ్ ఇచ్చారు.వీటితో పాటు 77 సర్వేనెంబర్ ఖరీజుఖాత పేరున ఉన్న ప్రభుత్వ భూములను పేదల నుండి కారుచౌకగా కొట్టేసి అక్రమ దందాకు పాల్పడుతున్నారు.సీలింగ్ భూముల్లో బడాబాబులు ఎలా పాగ వేశారో. అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు మొండి వైఖరీ అవలంభిస్తోందో ఉన్నతాధికారులు చర్యలు తీసకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# డ్రైనేజీ సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే

**జనసముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 13**

కూకట్ పల్లి కేపీహెచ్‌బీ డివిజన్‌లోని ఎల్‌ఐజీ 22--23 ప్రాంతంలో డ్రైనేజీ పొంగిపొర్లుతూ స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తొ కలిసి సమస్యాత్మక ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి డ్రైనేజీ సమస్యను తీసుకురాగా, వెంటనే స్పందించిన ఆయన సంబంధిత వాటర్‌వర్క్స్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు.

ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు ఎందుకు తీసుకోలేదని అధికారులను ప్రశ్నించారు. సమస్య పరిష్కారంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు లేదా ఇతర సమస్యలు ఉంటే వాటిని తన దృష్టికి తీసుకురావాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేసి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం



చేశారు.

అనంతరం ఆ ప్రాంతంలో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులపై కూడా ఎమ్మెల్యే గారు అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు సూచించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పరిష్కరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ రాజేశ్ రాయ్, భవాని,వాటర్‌వర్క్స్ అధికారులు, జీహెచ్‌ఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి నగర్‌లో భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ భూ సమస్యను పరిశీలించిన బండి రమేష్

**జనసముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 13**

కూకట్ పల్లి గాయత్రి నగర్ గాయత్రి నగర్ డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 1007లో ఉన్న భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ భూమికి సంబంధించిన సమస్యను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ బండి రమేష్ సోమవారం నాడు పరిశీలించారు.ఈ సందర్భంగా భూ సమస్యకు సంబంధించిన వివరాలను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. సమస్యకు సంబంధించిన అంశాలపై నాయకులతో చర్చించి, స్థానికంగా నెలకొన్న పరిస్థితులను సమీక్షించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్య పరిష్కారానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

స్థానిక ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బండి రమేష్ తెలిపారు. ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో లిలక్ష్మయ్య, గాయత్రి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్తాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల సత్యం, రాఘవేంద్రరావు, కనకయ్య, విట్టల్ రెడ్డి, ఇంద్ర సింగ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి నగర్: గాయత్రి నగర్ డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 1007లో ఉన్న భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ భూమికి సంబంధించిన సమస్యను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ




ఇన్‌చార్జ్ బండి రమేష్ సోమవారం నాడు పరిశీలించారు.

ఈ సందర్భంగా భూ సమస్యకు సంబంధించిన వివరాలను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. సమస్యకు సంబంధించిన అంశాలపై నాయకులతో చర్చించి, స్థానికంగా నెలకొన్న పరిస్థితులను సమీక్షించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్య పరిష్కారానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

స్థానిక ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బండి రమేష్ తెలిపారు. ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో లిలక్ష్మయ్య, గాయత్రి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్తాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల సత్యం, రాఘవేంద్రరావు, కనకయ్య, విట్టల్ రెడ్డి, ఇంద్ర సింగ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు గాయత్రి దేవి అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారు





**వెల్దండ,అక్టోబర్,13(జనసముద్రం న్యూస్)**

మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయస్వామి దేవాలయంలో, పాండురంగ నాయక స్వామి ఆలయంలో సోమవారం దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు అల్లంపల్లి కృష్ణ , కార్యదర్శి పాలాది సంతోష్ ఆధ్వర్యంలో పూజలు ఘనంగా జరిగాయి. అమ్మవారు రెండవ రోజు గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్,డిసిసి ఉపాధ్యక్షులు యన్నశీ భూపతిరెడ్డి, ఎస్సై యుగంధర్ రెడ్డి లు పాల్గొన్నారు, ఉత్సవ కమిటీ ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అంతకుముందు జర్నలిస్టు సోదరులు మిరియాల రాజయ్య,బొమ్మిశెట్టి శ్రీనివాసులను శాలువాలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, బాణవత్ శంకర్ నాయక్, ఎండీ రషీద్ , కొయ్యల పుల్లయ్య,ఉప్పు ఆంజనేయులు , మట్ట మదన్ గౌడ్ , పూరి వజ్ర లింగం , కుమారస్వామి , సంతోష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జానయ్య కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ సిద్ధగోని రమేష్

**వెల్దండ,అక్టోబర్,13(జనసముద్రం న్యూస్)**

మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన జానయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి గ్రామ సర్పంచ్ సిద్ధగోని రమేష్ ద్వారా 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు అనంతరం సర్పంచ్ సిద్ధగోని రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా



కల్పించారు,ఈ కార్యక్రమంలో గోరంట్ల వెంకటయ్య, వరికుప్పల అడువయ్య, కొప్పుల రవికుమార్, సర్వాది ప్రవీణ్, శ్రీను, శ్రీరాములు, మొగులయ్య, వెంకటయ్య మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భద్రాద్రిలోగురు షోటోకాన్ కరాటే అకాడమీ, హనుమకొండ, వరంగల్ వారి 2డేస్ క్యాంప్.





క్యాపిటల్ వాయిస్ అక్టోబర్ 12

**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

గురు షోటో కాన్ కరాటే అకాడమీ వారు దివ్య క్షేత్రం భద్రాచలంలో రెండు రోజుల క్యాంప్ అక్టోబర్ 12, 13 తేదీలలోనిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా భద్రాచలం గోదావరి స్నాన ఘట్టాల వద్ద తమ విద్యార్థులకు శిక్షణను కూడా ఇవ్వడం జరిగింది.

విద్యార్థులతోతమ పర్యటనను కేవలం క్యాంపులా కాకుండా కరాటే విద్యార్థులకు శిక్షణ

కూడా ఇవ్వటం విద్యార్థులకు మంచి గుర్తింపును, సదవకాశాలను కూడాఇస్తుంది.

## భూ పరిపాలన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి,

**•భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12, 2026:** భూ పరిపాలన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ప్రభుత్వ భూములలో ఉన్న అర్హమైన ఖాళీ స్థలాలు, ఇండ్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్, పట్టణ భూ గరిష్ఠ పరిమితి, భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తులు, సింగరేణి బొగ్గు గనుల పరిధిలోని భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, జీ.ఓ. నెం.59కు సంబంధించిన మార్గదర్శకాల అమలుపై సమావేశం నిర్వహించి, గ్రామాల రీ-సర్వే పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ మెమోల ప్రకారం పెండింగ్ దరఖాస్తుల పరిశీలన, అర్హత కలిగిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ, నిర్దేశిత నిబంధనలు, కోర్టు ఆదేశాలకు అనుగుణంగా





తీసుకోవలసిన చర్యలు, గ్రామాల రీ-సర్వే పనుల పురోగతి ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా సర్వే బృందాలను ఏర్పాటు చేసి, తగు శిక్షణ అందించాలని, నాయబ్ తహసిల్దార్ నుండి జూనియర్ అసిస్టెంట్ వరకు సర్వే విధానం, పరికరాల ఉపయోగం పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వ భూములలోని అర్హమైన ఖాళీ స్థలాలు, ఇళ్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని సూచించారు. యుఎల్‌సి, భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. సింగరేణి బొగ్గు గనుల పరిధిలోని భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో ప్రభుత్వ ఆదేశాలు, నియమ నిబంధనలను పాటించాలని సూచించారు. జి.ఓ.నెం.59కు సంబంధించిన మార్గదర్శకాల అమలను అమలు చేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో ప్రభుత్వ మార్గదర్శకాలు, సంబంధిత చట్టాలు, నిబంధనలు, కోర్టు ఆదేశాలను అమలు చేయాలని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ భూముల రీ సర్వే, అర్హమైన ఖాళీ స్థలాలు, ఇండ్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్, పట్టణ భూ గరిష్ఠ పరిమితి, భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తులు, సింగరేణి బొగ్గు గనుల పరిధిలోని భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, జీ.ఓ. నెం.59 అమలులో ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ సందర్భంగా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, బి-సూపరింటెండెంట్ అతీష్, డి-సూపరింటెండెంట్ కవిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు,

**• మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12, 2026:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణంలోని ఆర్కా బేకరీలో పని చేస్తున్న ఉద్యోగులు తమకు గత 3 నెలలుగా రావలసిన జీతాలను ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం కొత్తహరిపేట గ్రామానికి చెందిన భానోత్ దేశాయ్ తనకు గ్రామంలో గల భూమి నిషేధిత జాబితాలో చూపుతోందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం మల్లంపేట గ్రామానికి చెందిన కొండ్ర సుదర్శన్ తమ గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వేమనపల్లి మండలం సంపుటం గ్రామానికి చెందిన కుబిడే వెంకటేశం రైతులతో కలిసి నీల్వాయి ప్రాజెక్టు ఎడమ కాలువలో పూడుకుపోయిన మట్టిని తొలగించి పంట సాగుకు నీటిని అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన ఆతుకూరి సుప్రజ చెన్నూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ





అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన అబ్దుల్ సత్తార్ ఓవర్ బ్రిడ్జి సమీపంలోని పోచమ్మ చెరువు నుండి వచ్చే వరద కాలువకు సంబంధించి జరిగిన భూ ఆక్రమణలను తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సి.పి.ఎం. జిల్లా ప్రతినిధి బోడెంకి చందు జిల్లాలోని నెన్నెల మండలం కోనంపేట ఆదివాసి సాగు భూములలో జరిగే దౌర్జన్యాలు, దాడులను ఆపి పోడు సాగు చేసుకుంటున్న భూములు వారికి ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం మద్దికల్ గ్రామానికి చెందిన జయ్యారపు దుర్గ ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి జాబితాలో తన పేరు వచ్చిందని, ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రంలోని సుందరయ్య కాలనీకి చెందిన లిక్కి శంకరయ్య తన కూతురుకు గిఫ్ట్ డీడ్ ద్వారా ఆస్తి ఇచ్చానని, ఇప్పుడు తనకు ఎలాంటి ఆధారం లేకుండా ఉన్నానని, తనకు అట్టి ఆస్తిని తిరిగి ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ లోని 37వ వార్డుకు చెందిన జె.కృష్ణారావు తమ వార్డు ప్రగతి నగర్ లో సి.సి. రహదారులు, మురుగు కాలువలు ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 47 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో వెట్టి చాకిరీ నిర్మూలనపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు రూపొందించిన "స్వేచ్ఛా రథం" వాహనాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి క్రాంతి కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ వెట్టి చాకిరీ, బలవంతపు శ్రమ వంటి దురాచారాలను నిర్మూలించి కార్మికులకు న్యాయం జరిగేలా స్వేచ్ఛ రథం ద్వారా అవగాహన కల్పించడంతో పాటు బాధితులకు సహాయ సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో బాండెడ్ లేబర్ హెల్ప్ లైన్ నం.080-6943434 పై అందరికీ తెలిసే విధంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, భూగర్భ గనులు, క్వారీయింగ్, వ్యవసాయ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు అవగాహన కల్పించి వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కలిసికట్టుగా కృషి చేయాలి

**•రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత: కవ్వ లక్ష్మారెడ్డి**

**ఎల్కతుర్తి, అక్టోబర్ 12(జనసముద్రం)** భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య వాదులు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు ఐక్యంగా ముందుకు రావాలని భారత రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక హుస్నాబాద్ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం ఎల్కతుర్తి అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన విలేకరుల



సమావేశంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానాల ఆధారంగా రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగం కుల, మత, లింగ వివక్షలకు తావులేకుండా ప్రజల హక్కులను పరిరక్షించే లక్ష్యంతో రూపొందించ బడిందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, వాటిని ఎదుర్కొనేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలతో పాటు ప్రజాస్వామికవాదులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు ఒకే వేదికపైకి రావాలని కోరారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక ఎల్కతుర్తి మండల కమిటీ ఏర్పాటుకు అక్టోబర్ 15 గురువారం ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలో సమావేశం నిర్వహించ నున్నట్లు తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కృషి చేసే ప్రజాస్వామిక వాదులు, మేధావులు, ప్రజా సంఘాలు, బహుజన సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కవ్వ లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో దేగల సారయ్య, సాతూరి చంద్రమౌళి, చదిరం నాగేశ్వర్, అడ్డూరి అనిల్, బొంకురి రాజ్, గొల్లపల్లి రవి, బొంకురి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో అభ్యర్థుల కొరకు సదుపాయాల కల్పన,

**• మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12, 2026:** విద్యార్థులు, పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థుల కొరకు గ్రంథాలయంలో సదుపాయాలు కల్పించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించి, విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో మాట్లాడి, గ్రంథాలయంలో వారికి కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి, అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను గుర్తించి, మెరుగైన వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రంథాలయంలోని మరుగుదొడ్లకు నీటి సౌకర్యం కల్పించాలని, విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులకు ఎలాంటి



ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, గుర్తించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. నూతనంగా కొనుగోలు చేసిన పోటీ పరీక్షల పుస్తకాలను పరిశీలించి, వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, అధ్యయన సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా చదవాలని, నిరంతరం సాధన చేస్తూ పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని, కష్టపడి చదివి, మంచి ఫలితాలు సాధించి, తమ లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు.



## భద్రకాళీ దేవస్థానంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు





**అన్నపూర్ణేశ్వరి అలంకారంలో..మకర, చంద్రప్రభ వాహన సేవలు**

**హనుమకొండ అక్టోబర్ 12(జనసముద్రం)** కాకతీయుల రాజధాని ఏకశిలా నగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు రెండో రోజు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని అన్నపూర్ణేశ్వరిగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం బ్రహ్మచారిణి దుర్గా క్రమంలో, సాయంత్రం దేవజా దుర్గా క్రమంలో పూజారాధనలు జరిపారు. మకర వాహన సేవ, సాయంత్రం చంద్రప్రభ వాహన సేవ నిర్వహించారు. మకర వాహనంపై గంగాభవానిగా, చంద్రప్రభ వాహనంపై రాజరాజేశ్వరిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అన్నపూర్ణేశ్వరి అలంకారంలో అమ్మవారిని దర్శించుకోవడం వల్ల ఆకలి బాధలు తొలగి, అన్నసమృద్ధి కలుగుతుందని భక్తుల విశ్వాసమని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. బ్రహ్మచారిణి దుర్గాదేవి ఆరాధన సాధకులకు జ్ఞానం, ఆధ్యాత్మిక శక్తిని ప్రసాదిస్తుందని వివరించారు.

## కన్నుల పండుగగా నవరాత్రి ఉత్సవాలు ..

**•ఆలయ చైర్మన్ జూలూరు రమేష్ బాబు .**

**కల్వకుర్తి జనసముద్రం(న్యూస్ అక్టోబర్12)** కల్వకుర్తి పట్టణములోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం వాసవి మాత భక్తులకు అర్ధనారీశ్వరి రూపంలో దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు మహిళలు తరలివచ్చి వేడుకలలో పాల్గొన్నారు. ఆవోప ఆధ్వర్యంలో అమ్మవారికి తిలకదరణ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు నిర్వహించిన నృత్య కళా ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ 37 సంవత్సరాలుగా ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దసరా సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాలకు హాజరై భక్తులకు అన్నప్రసాదం అందిస్తున్నామని చెప్పారు.



2500 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కల్మిచర్ల గోపాల్, కార్యదర్శిలు నారాయణరాజు, పానుగంటి నవీన్, కోశాధికారులు గుబ్బ కిషన్, వాసా మనీష్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాసా శేఖర్, ఆవోప అధ్యక్షుడు కల్మచర్ల రాఘవేందర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఎల్కతుర్తి మండలంలో ముగ్గురు బీఆర్ఎస్ నాయకుల కుటుంబాలకు పరామర్శ





**•నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**ఎల్కతుర్తి, అక్టోబర్ 12(జనసముద్రం)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో ఇటీవల మరణించిన ముగ్గురు బీఆర్ఎస్ నాయకుల కుటుంబాలను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎల్కతుర్తి గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగం రాజు, సూరవరం వేమారెడ్డి, వీరనారాయణపూర్ గ్రామ బీఆర్ఎస్ మాజీ శాఖ అధ్యక్షుడు చదిరం రమేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ నేపథ్యంలో వారి స్వగృహాలకు వెళ్లిన వొడితల సతీష్ కుమార్, మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్, తంగేడ మహేందర్, గొల్లె మహేందర్, శేషగిరి, కడారి రాజు, కుర్ర సాంబమూర్తి గౌడ్, కోరే రాజ్ కుమార్, చదిరం నాగేశ్వర్, శ్రీనివాస్, జూపాక జడ్సన్‌తో పాటు మండల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రులు ప్రారంభ సమయాన ఆదివారం భద్రాద్రిలో అంగరంగ వైభవంగా జరిగినగోదావరి హారతి.

**జనసముద్రం న్యూస్అక్టోబర్ 12 జిల్లా స్టాపర్ టెంపుల్ టౌన్ భద్రాచలం.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారి సంకల్పంతో ప్రారంభమై భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం వారిచే ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి నదీహారతి అక్టోబర్ 11 ఆదివారం భద్రాద్రి దివ్య క్షేత్రం గోదావరి స్నాన ఘట్టాల వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు ప్రారంభము కావడంతో లలిత పరమేశ్వరి మాతకు సైతం అష్టోత్తర శతనామావళి నిర్వహించి శ్రీ



సీతారామచంద్ర స్వామి వారికి దుర్గామాతకు, గోదావరి మాతకు ఘనంగా హారతులు సమర్పించడం జరిగింది. లోక కళ్యాణం కోసం ఉభయ తెలుగు రాష్ట్రాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కోరుతూ నిర్వహిస్తున్న ఈ మహత్కార్యంలో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవి మాత అనుగ్రహంతో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి మరియు గోదావరి మాత శుభాశీస్సులు పొందా ర ని పురోహిత సంఘం అధ్యక్షులు రామా వజ్జల రవికుమార్ తెలిపారు. సత్యప్రసాద్ శర్మ, రామాచార్యులు, తేజ శర్మ, సుబ్రహ్మణ్య శర్మ, తిరుపతిరావు, శివ, సత్యనారాయణ రెడ్డి, మొదలగువారు హారతులు సమర్పించారు. రవికుమార్ శర్మ లక్ష్మీ దంపతులు సమర్పించిన ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. సర్వేజనా సుఖినోభవంతు.

# నీటి వనరుల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలి,

**•రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12, 2026:**

ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం ఉన్నందున నీటి వనరుల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తంలో భాగంగా అన్ని జిల్లాలలోని రైతు వేదికలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా లోటు వర్షపాతం నమోదు అయినందున నీటి వినియోగంపై అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజలలో నీటి పొదుపు పై అవగాహన కల్పించాలని తెలిపారు. రబీ సీజన్ లో రైతులు వరి సాగు చేయవద్దని, బిందు సేద్యంతో ఆయిల్ పామ్, కూరగాయలు వంటి తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయాలని తెలిపారు. జలసిరి



కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, ఊట కుంటలు, పంట కుంటల పనులు చేపట్టి జన వనరులను కాపాడుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని 315 మండలాలలో లోటు వర్షపాతం నమోదు అయిందని, వచ్చే వర్షాకాలం నాటికి త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా నీటిని పొదుపుగా వినియోగించాలని తెలిపారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరాపై సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, భూగర్భ జల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు గ్రౌండ్ లెవెల్ నివేదికలను సమర్పించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు.

హాజీపూర్ మండలం గుడిపేటలోని రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా పశువైద్య శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి యాకూబ్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన అధికారి



అనిత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎల్ నినో ప్రభావం, లోటు వర్షపాతం నమోదు, నీటి లభ్యత, వరి మినహా ఆరుతడి, ఆయిల్ పామ్, పందిరి సాగు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రసార మాధ్యమాలు, కళాజాత బృందాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి అప్రమత్తం చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# దేవరకొండ సబ్ కలెక్టర్‌కు సమాచార హక్కు చట్టంపై వినతిపత్రం అందజేత

**•సమాచార హక్కు చట్టం పౌరుల చేతిలో బ్రహ్మాస్త్రం: ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్**

**•ఘనంగా ఆర్టీఐ చట్టం 21వ వార్షికోత్సవం**

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 12.దేవరకొండ. జిల్లా. నల్గొండ**

ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతను, జవాబుదారితనాన్ని పెంపొందించేలా సమాచార హక్కు చట్టం 2005ను కచ్చితంగా అమలు చేయాలని కోరుతూ ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్ ఆధ్వర్యంలో దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ తియాన్ మావికి ప్రజావాణిలో



వినతిపత్రం అందజేశారు

ఈ సందర్భంగా డా. కిషన్ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం పౌరుల చేతిలో బ్రహ్మాస్త్రం లాంటిదని, ప్రభుత్వ విధివిధానాలపై, పాలనపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో చట్టంలోని సెక్షన్ 4(1)బి ప్రకారం 17 అంశాలు మరియు సెక్షన్ 2(హెచ్) ప్రకారం విధిగా ఆర్టీఐ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్యాలయంలో ఏపీఐఓ (ఏ పి ఐ ఓ ), పీఐఓ (పి ఐ ఓ ), అప్పిలేట్ అధికారుల పేర్లను, ఫోన్ నెంబర్లను ఎప్పటికప్పుడు మార్పుచేర్పులతో ప్రదర్శించాలని, ఇన్వర్డ్, అవుట్వర్డ్ రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆయన కోరారు.

సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ ) నేపథ్యం:

దేశ ప్రజలకు ప్రభుత్వ శాఖల సమాచారాన్ని పారదర్శకంగా అందించే ఉద్దేశంతో పార్లమెంటు చట్టం ద్వారా 2005 అక్టోబర్ 12 నుండి ఇది అమల్లోకి వచ్చింది. ప్రభుత్వ పాలనలో జవాబుదారితనాన్ని పెంచి, అవినీతిని అరికట్టడంలో ఈ చట్టం కీలకపాత్ర పోషిస్తోంది. పౌరులు ఎవరైనా ప్రభుత్వ రంగ సంస్థలు లేదా శాఖల నుంచి నిర్ణీత కాలపరిమితిలోగా సమాచారాన్ని పొందేలా ఈ చట్టం పూర్తి హక్కు కల్పిస్తోంది. సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి నేటితో 21 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ వినతిపత్రం అందజేయడం విశేషం. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి పులిజాల గోవర్ధన్, నాయకులు లవుడి భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు ధ్వంసమవుతున్నా పట్టించుకోరా....? : బి ఆర్ ఎస్ మండల కమిటీ.

**పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జన సముద్రం న్యూస్, అక్టోబర్ 12.**

ఇసుక క్వారీల నుంచి సాగుతున్న రవాణా కారణంగా దెబ్బతిన్న రహదారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ పినపాక మండల కమిటీ డిమాండ్ చేసింది. భారీ వాహనాల రాకపోకలతో రహదారులు దెబ్బతింటుండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని కోరింది.

సోమవారం పినపాక మండల పరిధిలోని భూపతిరావుపేట, దుగినేపల్లి ఇసుక క్వారీలను, వాటికి అనుసంధానంగా ఉన్న రహదారులను బీఆర్ఎస్ పార్టీ



నాయకులు పరిశీలించారు. ఇసుక రవాణా ప్రభుత్వ ఆదాయానికి దోహదపడుతున్నప్పటికీ, అదే సమయంలో రహదారులు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం సమంజసం కాదని నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల రాకపోకలకు, రైతుల వ్యవసాయ అవసరాలకు రహదారులు ఎంతో కీలకమని తెలిపారు. రోడ్లు దెబ్బతినడం వల్ల ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఇసుక రవాణా కారణంగా రహదారుల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పినపాక మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, జెడ్పీటీసీ దాట్ల వాసుబాబు, ముఖ్య నాయకులు పోలిశెట్టి సత్తిబాబు, డాక్టర్ రవివర్మ, కొండేరు రాము, రాయల సత్యనారాయణ, బెడద సురేందర్, బుల్లిబాబు, గుండుం దామోదర్, శ్రీను, సర్వేశ్వరరావు, నర్సింహారావు, నరేష్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# "సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్" ఆధ్వర్యంలో సీఐ వెంకటేశ్వర్లుకు సన్మానం.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 12.**

పినపాక మండలం, ఏడూళ్ల బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) వెంకటేశ్వరరావు కఠిన సేవా పథకం అందుకున్న సందర్భంగా పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు సీఐ వెంకటేశ్వరరావుకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో అంకితభావంతో సేవలందిస్తూ కఠిన సేవా పథకాన్ని అందుకున్న ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో




శాంతిభద్రతలను కాపాడటంతో పాటు ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంలో పోలీసు శాఖ పాత్ర ఎంతో కీలకమని ప్రెస్ క్లబ్ సభ్యులు అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే అధికారుల సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ బాధ్యతలను నిర్వర్తించే పోలీసు అధికారులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, గౌరవ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గోడిశాల యోగి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, నిమ్మలింగారెడ్డి, దొడ్డ శ్రీనివాసరావు, గుమాస్ వెంకటేశ్వర్లు, గాదుదల దిలీప్, రియాజ్ పాల్గొని సీఐ వెంకటేశ్వరరావును అభినందించారు.

# సబ్ కలెక్టర్‌కు ఆర్టీఐ వినతిపత్రం అందజేసిన కొర్ర కిషన్ నాయక్

**-సమాచార హక్కు చట్టం పౌరుల చేతిలో బ్రహ్మాస్త్రం:- (ఆర్టీఐఏఎస్) స్టేట్ ప్రెసిడెంట్ డా. కొర్ర కిషన్ నాయక్**

**-ఘనంగా ఆర్టీఐ చట్టం 21వ వార్షికోత్సవ వేడుకలు**

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 12: డిండి :-**

ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతను, జవాబుదారితనాన్ని పెంపొందించేలా సమాచార హక్కు చట్టం-2005ను కచ్చితంగా అమలు చేయాలని కోరుతూ డిండి మండలానికి చెందిన ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు డా.కొర్ర కిషన్ నాయక్ ఆధ్వర్యంలో దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ తియాన్ మావికి సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.?ఈ సందర్భంగా కిషన్ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పౌరుల చేతిలో బ్రహ్మాస్త్రం లాంటిదని వెల్లడించారు. ప్రభుత్వ విధివిధానాలపై, పాలనపై




ప్రజలకు అవగాహన కల్పించడంలో ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో చట్టంలోని సెక్షన్ 4(1)ఎ ప్రకారం 17 అంశాలు మరియు సెక్షన్ 2(హెచ్) ప్రకారం విధిగా ఆర్టీఐ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే కార్యాలయంలో (ఏపీఐఓ),(పీఐఓ)అప్పిలేట్ అధికారుల పేర్లను,ఫోన్ నెంబర్లను ఎప్పటికప్పుడు మార్పుచేర్పులతో ప్రదర్శించాలని,ఇన్వర్డ్, అవుట్వర్డ్ రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆయన కోరారు.?సమాచార హక్కు చట్టం నేపథ్యం దేశ ప్రజలకు ప్రభుత్వ శాఖల సమాచారాన్ని పారదర్శకంగా అందించే ఉద్దేశంతో పార్లమెంటు చట్టం ద్వారా 2005 అక్టోబర్ 12 నుండి ఇది అమల్లోకి వచ్చిందని మరోసారి గుర్తు చేశారు.ప్రభుత్వ పాలనలో జవాబుదారితనాన్ని పెంచి,అవినీతిని అరికట్టడంలో ఈ చట్టం కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పౌరులు ఎవరైనా ప్రభుత్వ రంగ సంస్థలు లేదా శాఖల నుంచి నిర్ణీత కాలపరిమితి లోగా సమాచారాన్ని పొందేలా ఈ చట్టం పూర్తి హక్కు కల్పిస్తుందని అన్నారు.సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి నేటితో 21 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ వినతిపత్రం అందజేయడం విశేషమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి పులిజాల గోవర్ధన్, నాయకులు లవుడి భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వేయి స్తంభాల రుద్రేశ్వరాలయంలో వైభవంగా రుద్రేశ్వరీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు.. వేలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ**

**హనుమకొండ అక్టోబర్ 12(జనసముద్రం)**

చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో రుద్రేశ్వరీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు రెండో రోజు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు, నవవర్ణ అర్చనలు, పార్థివ పూజలు, వేద పారాయణం నిర్వహించారు.బ్రహ్మచారిణి దుర్గాదేవి అర్చనతో పాటు చంద్రప్రభ వాహన సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అన్నపూర్ణాదేవి



ఆరాధన జరిగే ప్రాంతంలో సస్యశ్యామలత్వం వెల్లివిరుస్తుందని, దుర్భిక్షం, దుఃఖం దరిచేరవని పురాణాలు తెలియజేస్తున్నాయని అర్చకులు వివరించారు.నవరాత్రుల్లో రెండో రోజు అమ్మవారిని బ్రహ్మచారిణిగా ఆరాధించడం విశిష్టమని, కుడిచేతిలో జపమాల, ఎడమ చేతిలో కమండలంతో అమ్మవారు దర్శనమిస్తారని తెలిపారు.

# కంకర రోడ్డుపైన ప్రయాణం, ఎల్కేశ్వరం గ్రామస్తులకు తప్పని ఇబ్బందులు,

**బీటీ మరిచిన ఆర్ అండ్ బి అధికారులు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి 12, 2026:**

మంచిర్యాల జిల్లా భీమారం మండలం లోని ఎల్కేశ్వరం గ్రామ ప్రజలు ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యానికి ప్రతిరోజు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, భీమారం నుండి మద్దికల్ మీదుగా ఎల్కేశ్వరం గ్రామానికి రోడ్డు నిర్మించడానికి గతంలో పనులు ప్రారంభించి, మద్దికల్ నుండి ఎల్కేశ్వరం మధ్యలో రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డు వేయకుండా అలాగే వదిలేయడంతో ప్రతిరోజు ఎల్కేశ్వరం గ్రామం



నుండి వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తున్న గ్రామస్తులు కంకర రోడ్డుపై బిక్కు బిక్కు మంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు, కావున వెంటనే అధికారులు స్పందించి మిగిలిన రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుచున్నారు

# సాయిసన్నిధిలో గాయత్రీ దేవి అలంకరణ.. 108 కలశాలతో సాయినాథునికి పెరుగు అభిషేకం





**భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం**

**చింతపల్లి, అక్టోబర్ 12 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి ):**

చింతపల్లి మండల కేంద్రం లోని సాయిసన్నిధిలో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో రెండో రోజు అమ్మవారిని గాయత్రీ దేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. భక్తులు పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం సాయినాథునికి మధ్యాహ్న హారతి సమర్పించారు. ఆలయ చైర్మన్ మంచికంటి ధనంజయ ఆధ్వర్యంలో సాయినాథునికి 108 కలశాలతో పెరుగు అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జల్దా జయరాములు గజేంద్రమోక్షం ప్రవచనం చేశారు. భగవంతునిపై నమ్మకం, భక్తి, శరణాగతి ప్రాముఖ్యతను వివరించారు. ప్రవచనాన్ని భక్తులు ఆసక్తిగా ఆలకించారు. గాయత్రీ దేవి అలంకరణ, ప్రత్యేక పూజలు, అభిషేకం, ప్రవచనంతో సాయిసన్నిధిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో నిర్వహించిన కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు.

# మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.



**జనసముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి , అక్టోబర్ 12.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో రైతులకు మొతె, చిరుమల్ల, బట్టుపల్లి గ్రామాల్లో 2026-27 ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం, పినపాక సొసైటీ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పినపాక సొసైటీ సీఈవో టి. జ్ఞానదాసు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయా గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కేంద్రాల ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఈఓ జ్ఞాన దాస్,ఏ ఓ చటర్జీ మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని 17% లోపు తేమ ఉండేలా ఆరబెట్టి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు సన్న రకాలకు రూ.500 బోనస్ అందజేస్తామని తెలిపారు. రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల వ్యవసాయ అధికారి చటర్జీ, ఏఈవో అనిల్, రమాదేవి, పీపీసీ ఇన్‌చార్జ్‌లు ఎస్. విజయ్ కుమార్, జి. సైనిపున్ పాల్గొన్నారు.

# రవిచంద్ర మృతి ఘటనతో తనకు, కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు: సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 12.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని కలవలనాగారం గ్రామానికి చెందిన బాదావత్ రవిచంద్ర మృతి ఘటనపై కాంగ్రెస్ పార్టీకి, తనకు సంబంధం ఉందంటూ కొందరు చేస్తున్న ఆరోపణలను కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఖండించారు. కొందరు నాయకుల మాటలు పట్టుకొని వాస్తవాలు తెలుసుకోకుండా తనపై దుష్ప్రచారం చేయడం సరికాదని ఆయన అన్నారు.

### కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటున్నాం :

ఏజెన్సీ, ఆదివాసీ గిరిజన ప్రాంతమైన కరకగూడెం మండలంలో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి ఉండటమే తన నైజమని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు తన వంతుగా అండగా ఉంటూ, అందరినీ కలుపుకొని ముందుకు సాగుతున్నానని స్పష్టం చేశారు. ఏ కులానికి చెందిన వారైనా ఆపదలో ఉన్నప్పుడు, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, అవసరమైన సందర్భాల్లో పరామర్శలకు వెళ్లి, అంత్యక్రియల్లో సైతం పాడె మోసి అండగా నిలిచిన చరిత్ర తనదని పేర్కొన్నారు.

### బాధిత కుటుంబానికి అండగా నిలవడానికి వెళ్తుంటే దుష్ప్రచారం చేయడం సరికాదు:

రవిచంద్ర మృతి విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితులను పరిశీలించానని, బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి అండగా నిలిచేందుకు ప్రయత్నించానని తెలిపారు. మరోసారి బాధిత కుటుంబ సభ్యులను కలిసి, వారికి అవసరమైన భోజన సదుపాయాల గురించి చర్చించేందుకు వెళ్తున్న సమయంలో తనపై రాజకీయ దుష్ప్రచారం చేయడం బాధాకరమని అన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా కొందరు నాయకుల మాటలను ఆధారంగా చేసుకొని తనను, కాంగ్రెస్ పార్టీని వివాదంలోకి లాగడం సమంజసం కాదని స్పష్టం చేశారు.

### నిందితుడు ఎవరైనా చట్టపరమైన చర్యలకు మద్దతు ఇస్తాం:

"మాకు ఈ ఘటనతో ఎలాంటి సంబంధం లేదు. నిందితుడు ఎవరైనా, ఏ కులానికి చెందిన వారైనా చట్టం ముందు అందరూ సమానమే. నేరం చేసినట్లు విచారణలో నిర్ధారణ అయితే చట్ట ప్రకారం శిక్ష పడాల్సిందే. తప్పు చేసిన వ్యక్తిని సమర్థించే ప్రసక్తే లేదు. చట్టపరమైన చర్యలకు మేము ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటాం. బాధిత కుటుంబానికి న్యాయం జరగాలన్నదే మా అభిమతం" అని సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ స్పష్టం చేశారు.

### కులాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకోవాలి:

ఈ ఘటనను అడ్డుపెట్టుకొని కులాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం, కులమతాల మధ్య విభేదాలు సృష్టించడం మానుకోవాలని ఆయన కోరారు. ఇలాంటి సున్నితమైన ఘటనలను కొందరి రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకొని వ్యక్తిగత ఆరోపణలు చేయడం సిగ్గుచేటని,కలవలనాగారం ప్రజలకు తన వ్యక్తిత్వం, ప్రజలతో తనకున్న అనుబంధం గురించి తెలుసునని ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసే విధంగా కాకుండా, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, న్యాయం జరిగే వరకు వారికి మద్దతుగా నిలుస్తామని సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ భరోసా ఇచ్చారు. పోలీసులు ఈ ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

# పండగ పూట పల్లెకు పయనం సాగేదెలా

- -కంకర పరచి,బిటి వేయడం మరిచారు.
- ఏండ్లు గడుస్తున్నా కనికరించని కాంట్రాక్టర్,అధికారులు,ప్రజాప్రతినిధులు

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 12: డిండి :-**





దసరా పండగను పురస్కరించుకొని హైదరాబాద్,ఇతర పట్టణాల్లో జీవనం సాగిస్తున్న ప్రజలు పండగకు ఏదేమైనా తమ స్వంత గ్రామానికి వెళ్తారు.కానీ నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని వావిలికోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని వద్దెర గూడెం ప్రజలు మాత్రం తమ గ్రామానికి వెళ్లాలంటే దడుసుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే వావిలికోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని వద్దెర గూడెం,బ్రాహ్మణపల్లి, బ్రాహ్మణపల్లి తండా వాసుల ప్రయాణార్థం బిటి రోడ్డు నిర్మాణం కోసం కొన్నేళ్ల క్రితం సదరు కాంట్రాక్టర్ ఆదిలోనే హంసపాదుగా కంకరపోసి వదిలేసారు.గత సంవత్సరం కురిసిన వర్షాలకు మడుగులను తలపించి ప్రయాణికులకు తీవ్ర అంతరాయం కలిగి ఎంతో మంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురయ్యారు. అధికారులను మొరపెట్టుకున్నా, ప్రజాప్రతినిధులను వేడుకున్నా, కాంట్రాక్టర్ ను బతిమిలాడినా ప్రయోజనం లేకుండా పోయింది.ఇప్పటికి రోడ్డుపై కంకర చిందర వందరగా పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఏళ్ళు గడుస్తున్నా పనులు మాత్రం జరగడం లేదు. పండగకు పల్లెకు పోదామంటే వద్దెరగూడెం వసూలు ఆ రహదారిపై వెళ్లాలంటే నరకానికి వెళ్లినట్లుగా భావించి పండగకు వెళ్లలేని పరిస్థితిలో ఆందోళన చెందుతున్నారు.ప్రజాపాలనలో ప్రజలకు అవసరమైన పనులు వీలైనంత త్వరగా పూర్తి ఐతాయని భావించిన వద్దెర గూడెం,బ్రాహ్మణపల్లి, బ్రాహ్మణపల్లి తండా ప్రజలకు కంకర రోడ్డుతో కన్నీళ్లే మిగిల్చారని అధికారులు, ప్రజాప్రతినిధులపై మండిపడుతున్నారు.ప్రజాపాలనలో ఏపని పూర్తిగా కావడం లేదని ప్రజలకు అవరమైన పనులు చేయడంలో కూడా అధికారులు ప్రజాప్రతినిధులు చేతులెత్తేస్తున్నారని బిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇది ప్రజాపాలన కాదని ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసే పాలన అని అన్నారు.ఏళ్ళు గడుస్తున్నా బిటి వేయకుండా అర్థాంతరంగా వద్దెర గూడెం రోడ్డును వదిలేసారని అన్నారు.ప్రభుత్వం ప్రజలకు అడిగిన పనులు చేస్తుందని నమ్మకం పోయిందని విసిగి వేసారిన ప్రజలు ప్రభుత్వం నమ్మకాన్ని వదిలేసారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# స్వర్ణ గ్రామ సచివాలయ నూతన భవనం ప్రారంభోత్సవం

- నాగినేని రమేష్ నాయుడు ఆధ్వర్యంలో

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ అక్టోబర్ 12**



ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు స్వర్ణ గ్రామంలో నూతన గ్రామ సచివాలయ భవనం, ప్రహరి గోడ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మరియు సతీమణి శ్రీమతి ముక్కా వరలక్ష్మిరెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నూతన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించి, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సచివాలయ భవనాలు దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఇటువంటి నిర్మాణాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధికారులు ఎన్డీఏ కూటమి నాయకులు, నాగినేని రమేష్ నాయుడు, పయ్యావుల. కోటేశ్వర్ నాయుడు , శివయ్య నాయుడు, ఓబులవారిపల్లి మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి ఫణీంద్ర వెంకటేష్ ఓబిలి ప్రసాద్ రెడ్డి నీటి సంఘం అధ్యక్షులు సుబ్బానాయుడు మండల అభివృద్ధి అధికారి రాజేందర్ డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్ రెడ్డి, ఎన్. డి. ఏ కూటమి నాయకులు వేమన సుబ్రహ్మణ్యం నాయుడు, గజేంద్ర నాయుడు సయ్యద్ భాష జమీర్ అక్బర్ భాష, మండల పోలీస్ అధికారి సుజన కుమార్, సింగిల్ విండో అధ్యక్షులు కమతం నాగరాజు, కల్లా. చలపతి, శ్రీనివాసులు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు బ్రహ్మయ్య నాయుడు, ఆర్ ఐ రామ్మోహన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పాటూరు చంద్రారెడ్డి, కిరణ్, మహేష్,ప్రజలు పాల్గొన్నారు.

## మునుగోడు మెగా బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న నాంపల్లి మండల మహిళలకు అభినందనలు

**జన సముద్రం న్యూస్ । నల్లగొండ । నాంపల్లి । అక్టోబర్ 12**



మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా బతుకమ్మ సంబరాల్లో నాంపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చి పాల్గొన్న మహిళలందరికీ నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాంపల్లి మండలంలోని వివిధ గ్రామాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పట్ల తమకున్న అభిమానాన్ని చాటిచెప్పారని అన్నారు. మహిళల ఐక్యత ఉత్సాహం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.మెగా బతుకమ్మ సంబరాల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాంపల్లి మండలంలోని అన్ని గ్రామాల మహిళలకు మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## ఆధార్ సేవల పేరుతో అధిక వసూళ్లు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, అక్టోబర్ 12;**

జిల్లాలో ఆధార్ సేవలు, సచివాలయం కేంద్రాల్లో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వేదిక లో సీపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ విధంగా వసూలు చేస్తుండటం తో పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.



## కరకగూడెం హత్య ఘటనపై దర్యాప్తు ముమ్మరం - ఇన్‌చార్జి డీఎస్పీ అరుణ్ కుమార్.

**జనసముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి , అక్టోబర్ 12**





కరకగూడెం మండలంలోని కలవలనాగారం గ్రామానికి చెందిన యువకుడు బాదావత్ రవిచంద్ర హత్య కేసులో పోలీసుల దర్యాప్తు వేగవంతమైంది. మణుగూరు ఇన్‌చార్జి డీఎస్పీగా ఉన్న భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో విచారణ జరుగుతోంది. ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నాగేశ్వరరావు కేసును పర్యవేక్షిస్తున్నారు.మృతి ని తల్లి బానోత్ విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, కరకగూడెం గ్రామానికి చెందిన ఇమ్రాన్ పై అనుమానం ఉన్నట్లు మృతుడి తల్లి అనుమానం వ్యక్తం చేసినట్లు తెలిపారు.నిందితుడిని త్వరలోనే అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతామని, బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని డీఎస్పీ అరుణ్ కుమార్ తెలిపారు.

## రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన వాసవి మాత

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 12:**




ఒంటిమిట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నవరాత్రులలో రెండవ రోజు సోమవారం వాసవి మాత శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో దర్శనమిస్తున్నది. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సోమిశెట్టి మనోహర్ బాబు ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు రాత్రి 9 గంటలకు దశహారతులతో మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం జరిగింది

## చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి రూ.2 లక్షల విరాళం

**జన సముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 12 /ద్వారకాతిరుమల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి భక్తులు రూ.2,00,011 విరాళంగా అందజేశారు. విజయవాడకు చెందిన పిడికిటి రామలింగేశ్వర ప్రసాదు కుటుంబ సభ్యులు రూ.1,00,011, భీమవరంకు చెందిన పరిమి పట్టాభి రామశాస్త్రి కుటుంబ సభ్యులు రూ.1,00,000 ను సోమవారం ఆలయ కార్యాలయంలో అందజేశారు. ఏఈవో నటరాజురావు , దాతలను ప్రత్యేకంగా అభినందించి స్వామివారి ప్రసాదాలు, పథక పత్రాలను అందజేశారు.

## జనసేనలో నూతన బాధ్యతలు-శ్రేణుల్లో సంతోషం

**జనసముద్ర న్యూస్/ ఏలూరు జిల్లా/ అక్టోబర్ 12/ద్వారకాతిరుమల**

గోపాలపురం నియోజకవర్గ జనసేనలో నూతన బాధ్యతలు ప్రకటించడంతో శ్రేణుల్లో సంతోషం నెలకొంది. గోపాలపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జి దొడ్డిగర్ల సువర్ణరాజుకు నియోజకవర్గ సమన్వయకర్తగా, ద్వారకాతిరుమల మండల అధ్యక్షుడు దాకారపు నరసింహమూర్తికి నిర్వహణ కమిటీ సభ్యుడిగా, ద్వారకాతిరుమల జనసేన వీర మహిళ మనుబోలు అరుణకుమారికి నిర్వాహక దళ్‌లో నూతన బాధ్యతలు దక్కాయి.పార్టీ అధిష్ఠానం ప్రకటించిన ఈ నూతన బాధ్యతలతో నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నూతన బాధ్యతలు పొందిన నాయకులకు మండల నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## చేగొండపల్లి, సింగన్నపల్లి, మామిడిగొంది అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేసిన రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, అక్టోబర్ 12,**





ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం , పోలవరం మండలంలోని చేగొండపల్లి, సింగన్నపల్లి, మామిడిగొంది గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను ఏపీ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్, పోలవరం నియోజకవర్గ టీడీపీ నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేంద్రాల నిర్వహణ తీరును పరిశీలించి, చిన్నారులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. సిబ్బందితో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. చిన్నారులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన సేవలు అందేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## తిమ్మాపురంలో పునఃప్రారంభమైన ఎరువుల గోడౌన్



**జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా/అక్టోబర్ 12/ద్వారకాతిరుమల**

ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర విశాల సహకార సంఘం ఆధ్వర్యంలోని ఎరువుల గోడౌన్ ను సోమవారం పునఃప్రారంభించారు.గత పదేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ఈ గోడౌన్ ను ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మరమ్మతులు చేసి సోమవారం అందుబాటులోకి తెచ్చారు. రైతులకు అన్ని రకాల కాంప్లెక్స్ ఎరువులు అందించేందుకు విక్రయాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ... రైతు మేలు చేసే ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు చిలుకూరి సూర్యకుమారి ధర్మారావు, లక్క బత్తుల మహేశ్వరి రాజు, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య, మాజీ ఎంపీటీసీలు ఘంటా చంద్రశేఖర్, పెండ్లి నాగరాజు, సీనియర్ నాయకులు వాసిరెడ్డి గాంధీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఘంటా శ్రీనివాసరావు, గరిమెళ్ల రాంబాబు, కొయ్యలమూడి రాంబాబు, ఆచంట సత్యనారాయణ, నీటి సంఘం డైరెక్టర్ బోళ్ల సత్యనారాయణ, మల్లాది రాము, మండల ఐటీడీపీ అధ్యక్షుడు ఏపూరి కిషోర్, సొసైటీ కార్యదర్శి కిషోర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అక్షిత పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న కేశవరెడ్డి




**జనసముద్రంన్యూస్,మాచర్ల, పల్నాడు జిల్లా, అక్టోబర్ 13;**

మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ టీడీపీ నాయకులు కొమెర శివ కూతురు చిన్నారి అక్షిత జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ టిడిపి నాయకులు యెనుముల కేశవరెడ్డి పాల్గొని, చిన్నారి అక్షిత కుకేక్‌తినిపించి,పుట్టినరోజుశుభాకాంక్షలు తెలియజేశారు.

## ఛలో మాచర్ల బీసీ గర్జన కి తరలి వెళ్ళిన కారంపూడి ముదిరాజ్ యూత్



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, అక్టోబర్ 13;**

మాచర్ల పట్టణం లో జరిగే బీసీ గర్జనకు కారంపూడి టౌన్ టీడీపీ మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ ఆధ్వర్యంలో కారంపూడి ముదిరాజ్ యూత్ తరలి వెళ్ళడం జరిగింది. ఈ గర్జన లో కటికల బాలకృష్ణ మరియు పలువురు బీసీ ముదిరాజ్ కులస్తులు కూడా పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అడహళ్లి ని మర్యాదపూర్వకంగా కలిసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, అక్టోబర్ 12;**

పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అదహళ్ళి ని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి జిల్లా కేంద్రమైన నర్సరావుపేట లో ని ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్పీ తో పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు.



పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అదహళ్ళి తో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి.

## ఘనంగా దేవి శరన్నవరాత్ర మహోత్సవములు



**దొనకొండ అక్టోబర్ 12 జన సముద్రం :**

మండల కేంద్రంలోని విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో దసరా మహోత్సవంలో భాగంగా ఆనంద ఆశ్రమంలో రెండవ రోజు శ్రీ వేద గాయత్రీ దేవిగా శ్రీ ఈశ్వరి మహదేవి దర్శనమిచ్చారు ఉదయం 6 గంటల నుండి అమ్మవారికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక అలంకరణ చేసి అమ్మవారికి అష్టోత్తర శతనామావళి సహస్రనామార్చన సామూహిక కుంకుమ పూజ నిర్వహించి పులిహోర పొంగళ్ళు విశేష నైవేద్యాలు నైవేద్యంగా సమర్పించి మహిళలచే సామూహిక హారతులు ఇచ్చారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంనారు వచ్చిన భక్తులకు ఆశ్రమ అర్చకులు మణి బాబు శర్మ తీర్థ ప్రసాదములు అంద చేశారు ఉభయ దాతలు దొనకొండ గుట్టమీద పల్లి అంకాల మల్లికార్జున భాగ్యమ దంపతులు వచ్చిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు మూడవరోజు మహా చండీగ శ్రీ ఈశ్వరీమహాదేవి దర్శనమిస్తుందని శ్రీ భైరవానంద స్వామి తెలియజేశారు

## కుర్రి శివారెడ్డి కి జడ్పీ చైర్మన్ పదవి ఇవ్వాలని మల్లయ్య నాయక్ విజ్ఞప్తి




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, అక్టోబర్ 12;**

కుర్రి శివారెడ్డి కి జడ్పీ చైర్మన్ పదవి ఇవ్వాలని వెల్దుర్తి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్ ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కి, మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ.. కుర్రి శివారెడ్డి గత వైఎస్సార్ సీపీ పాలనలో మాచర్ల నియోజకవర్గం టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలిచారు. గత వైసీపీ ప్రభుత్వం వల్ల చాలా సమస్యలు ఎదుర్కోవటం జరిగింది. మా పార్టీ లోకి వస్తే నీకు కావాల్సిన పదవులు ఇస్తామని ఆశ చూపినా కూడా, వాటికి ఆశ పడక తలవంచకుండా ముందుకు నడిచిన వ్యక్తి శివారెడ్డి అన్నారు. గత ఎన్నికల్లో జూలకంటి బ్రహ్మానందరెడ్డి తో నడిచి, మాచర్ల నియోజకవర్గానికి అత్యంత మెజారిటీ తీసుకురావడం లో కష్టపడ్డ వాడు శివారెడ్డి. కావున ఖచ్చితంగా ఆయనకు జడ్పీ చైర్మన్ పదవి ఇస్తే మాచర్ల నియోజకవర్గ ప్రజలందరూ సంతోషిస్తారని మల్లయ్య నాయక్ తెలిపారు.

## తండ్రిని కోల్పోయిన వీర బత్తిన సుధాని పరామర్శించిన పార్టీ నాయకులు మరియు మిత్రులు




**జనసముద్రం న్యూస్ కైకలూరు నియోజకవర్గం ప్రతినిధి :పండు బాబు**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు అక్టోబర్ 12: తెలుగుదేశం పార్టీ నాయకులు వీరబత్తిన సుధా తండ్రి 09/10/2026 మరణ వార్త తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు మిత్రులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. సుధా తండ్రి వీరబత్తిన యేసుదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ సందర్భంగా యేసుదాసు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.
ఈ పరామర్శ కార్యక్రమం ద్వారా పార్టీ నాయకులు మరియు మిత్రులుమధ్య ఉన్న అనుబంధం ఆప్యాయత పరస్పర సహకారం వెల్లడయ్యాయి

## ఇప్పటి వరకు టిడిపి సాధించిన విజయాల్లో బీసీల పాత్ర వెలకట్టలేనిది : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**- 34 శాతం పైగా రిజర్వేషన్ ప్రకటించడం ఒక చరిత్రే..!**
**- బడుగులను వైసీపీ పార్టీ ఊచకోత కోసింది..!**
**- రప్పా.. రప్పా.. అంటే ఇక రప్పాడిస్తాం..!**
**- జయహో బిసి కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి ఉద్ఘాటన..!**

**జనసముద్రంన్యూస్,పల్నాడుజిల్లా,మాచర్ల,అక్టోబర్ 13.**

నాలుగు దశాబ్దాల తెలుగుదేశం పార్టీ విజయాల్లో బీసీల పాత్ర వెలకట్టలేనిదని మాచర్ల శాసన సభ్యులుజూలకంటిబ్రహ్మానందరెడ్డిపునరుద్ఘాటించారు.

ఆదివారం స్థానిక మానుకొండ కళ్యాణ మండపంలో కూటమి పార్టీలో శ్రేణులు నిర్వహించిన జయహో బిసి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించేందుకు టిడిపి ఆది నుంచి పాటుపడుతుందని ఆయన చెప్పారు. ఆనాడు అన్న నందమూరి తారక రామారావు, నేడు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, రథసారథి లోకేష్ బడుగులను బలవంతులను చేస్తున్నారని వివరించారు. మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ.., ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రక్తం పారిన నేలపై నేడు తాగు, సాగు నీటి




ప్రాజెక్టులను నిర్మించుకుంటున్నామంటే ఆ ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు.
అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తూ.., కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా టీడీపీ తీర్చిదిద్దుతుందని తెలిపారు. నియోజకవర్గంలో బీసీ కులాల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఇప్పటికే స్థలాలను కేటాయించామని నిధులు అందజేసి వాటిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు కచ్చితంగా రిజర్వేషన్ కు మించి, రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.
బడుగులను వైసీపీ ఊచకోత కోసింది..!
బడుగులను వైసీపీ ఊచకోత కోసి, నా బీసీ అనడం జగన్ రెడ్డికి అలవాటేనని ఎమ్మెల్యే జూలకంటి విమర్శించారు. బీసీలైన చంద్రయ్య, జల్లయ్య, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు లను దారుణంగా హతమార్చిన పిన్నెల్లి దళం.., వైసీపీని నమ్ముకున్న బీసీలను కేసుల్లో ఇరికించారని ఆరోపించారు. రప్పా.. రప్పా.. అంటే ఇక రప్పాడిస్తాం..! స్థానిక ఎన్నికల్లో రప్పా.. రప్పా అంటే చూస్తూ ఊరుకోమని, రప్పాడిస్తామని ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు మా సహనాన్ని చూశారని.., ఇకపై మా ఆవేశాన్ని చూస్తారని హెచ్చరించారు. స్థానిక ఎన్నికల్లో అరాచకాలు,అలజడులు సృష్టిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి కూటమి పార్టీలకు సంబంధించిన బీసీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన
## తిరుమల పాలెం పంచాయతీలో 50 లక్షలతో సీసీ రోడ్లు డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ

**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/ అక్టోబర్ 12 / ద్వారకాతిరుమల**

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో ద్వారకాతిరుమల మండలం తిరుమలపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో మౌలికవసతులకల్పనకునిధులుమంజూరయ్యాయి. పావులూరివారిగూడెం, తిరుమలపాలెం గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు మంజూరు చేయించారు. సోమవారం



రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, మండల టీడీపీ అధ్యక్షుడు లంకా సత్యనారాయణ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పావులూరి నెహ్రూ, ఉపాధ్యక్షుడు మద్దాల గోపి, కార్యదర్శి గుంపుల లక్ష్మణరావు, మండల మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ మీరా, బూత్ ఇన్చార్జీలు హరీష్, నరేంద్ర, వెంకన్న, నారికొండ మురళి, సింహాద్రి సూర్యనారాయణ, వెలిగట్ల నాగేశ్వరరావు, కోట రామయ్య, కోరపాటి మధు, కొండపనేని వీర్రాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 9లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులకు గుడ్‌న్యూస్ చెప్పిన సీఎం చంద్రబాబు ప్రభుత్వం..నేరుగా ఖాతాల్లోకి డబ్బులు!

Agri Gold

**జనముద్రంన్యూస్, అక్టోబర్12;**

ఏపీలోని అగ్రిగోల్డ్ బాధితులకు ఏపీ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆ సంస్థకు సంబంధించిన భూములను విక్రయించి.. వచ్చిన డబ్బుతో బాధితుల బకాయిలు క్లియర్ చేయాలని సీఐడీ అధికారులకు అదేశాలు జారీ చేసింది.
రాష్ట్రవ్యాప్తంగా అధిక వడ్డీల ఆశ చూపి ఏజెంట్ల ద్వారా అగ్రిగోల్డ్ సంస్థ వందల కోట్ల రూపాయల డిపాజిట్లు సేకరించిన సంగతి తెలిసిందే.
ఏజెంట్లకు కమీషన్లు ఇస్తూ పెద్ద ఎత్తున నిధులు వసూలు చేసిన ఆ సంస్థ, సకాలంలో డిపాజిట్‌దారులకు డబ్బులు తిరిగి చెల్లించలేక చేతులెత్తేసింది.
డిపాజిట్ల రూపంలో వచ్చిన డబ్బుతో అగ్రిగోల్డ్ భారీగా భూములను కొనుగోలు చేసింది. ఎలాంటి వివాదాలు, సమస్యలు లేని అగ్రిగోల్డ్ భూములను విక్రయించి, ఆ ద్వారా వచ్చే మొత్తంతో బాధితులకు బకాయిలు చెల్లించాలని నిర్ణయించింది. ఈ మేరకు కర్నూలు ప్రాంతీయ సీఐడీ అధికారులు కీలక ఆదేశాలు జారీ చేసింది
ఇక ప్రభుత్వ ఆదేశాలతో రంగంలోకి దిగిన సీఐడీ అధికారులు అగ్రిగోల్డ్ బాధితులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అధికారులు నిర్ణయించిన తేదీ, ప్రాంతం ప్రకారం బాధితులు సీఐడీ కార్యాలయానికి చేరుకుని తమ ఒరిజినల్ పత్రాలను అధికారులతో సరిపోల్చుకుంటున్నారు. పత్రాల పరిశీలన కార్యక్రమం పూర్తయ్యేలోగా వివాదాలు లేని భూములను ప్రభుత్వం వేలం ద్వారా విక్రయించనుంది. తద్వారా వచ్చిన డబ్బును బాధితులందరికీ సమానంగా పంపిణీ చేయాలని సీఐడీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయం, అధికారుల చర్యలతో ఎట్టకేలకు తమకు న్యాయం జరుగుతుందని అగ్రిగోల్డ్ బాధితుల్లో కొత్త భరోసా నెలకొంది.

## పేటలో 2 వేలకు చేరిన సన్న బియ్యం.. కొనలేం.. తినలేం అంటున్న పేద ప్రజానీకం

**నెల్లూరు, అక్టోబర్ 12, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

మార్కెట్లో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పెరుగుతున్న ధరలు పేదవాడి పై పెనుబారం మోపుతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం ధరల నియంత్రణ చట్టాలు ఎక్కడ అని ప్రజానీకం ప్రశ్నిస్తున్నారు. బంగారు ఆభరణాలు కొనలేని స్థాయికి ధరలు పెరిగిన సంగతి తెలిసిందే, కానీ ఆకలి తీర్చే బియ్యం ధరలు నేడు పేదవాడు కొనలేని స్థితిలో2 వేలకు పైచిలుకు ధరలకు చేరాయి. సన్న బియ్యం కిలో80-90రూ /- పెరగడంతో 25 కిలోల సన్న బియ్యం రెండు వేలకు పైన ధరలు పెంచేయడంతో కొనలేం, తినలేం అన్న పరిస్థితికి వచ్చింది. గతంలో కిలో బియ్యం50రూ,, ఉన్న ధర నేడు 90 కి మిల్లర్ల యజమానులు పెంచడంతో పేదవాడి పైనే ఆర్థిక భారం పడుతోంది. ఉన్నపలంగా డిమాండు చూపించి రైస్ మిల్లుల యజమానులు ధరలు పెంచడంతో ఆర్థికపరమైన సమస్యలు తలెత్తుతున్నాయి.



ప్రభుత్వం ధరల నియంత్రణ కట్టడిలో చర్యలు చేపట్టి నియంత్రణ చేపట్టకపోవడంతో ప్రతి పేద కుటుంబీకుని పై ఆర్థిక భారం పడుతోంది. ఆగస్టు మాసంలో సబ్సిడీ సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి, రైస్ మిల్లుల ద్వారా సరసమైన ధరకే సబ్సిడీ బియ్యం అందిస్తామని అమలు చేసిన ఆ పథకం గాలిలో దీపంలా మారింది. నేడు సబ్సిడీ సన్న బియ్యం పథకం సరఫరా ఏ రైస్ మిల్లులో సరఫరా చేయకపోవడంతో అధిక ధరలతో అమ్ముతున్న సన్నబియ్యాన్ని అప్పులు చేసి కొనుగోలు చేయక తప్పడం లేదు. సబ్సిడీ సన్న బియ్యం సరఫరా పథకం ఏమైందని ప్రశ్నించిన ఆ పథకం కింద
ఆ ధరలకు సరఫరా చేయలేమంటూ మిల్లర్ల యాజమాన్యం చేతులెత్తేశారు. నేడు పౌరసరఫరాల శాఖ సరికొత్త పథకం అంటూ సబ్సిడీ ధరలకే రాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్ల ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తామంటున్న ప్రకటన సజావుగా సాగుతుందా! సన్న బియ్యం సబ్సిడీ ధనికే పేదలకు అందుతుందా అనేది ప్రజల్లో ప్రశ్నార్థకంగా ఉంది. సులూరుపేట, నాయుడుపేట పట్టణాల్లో బియ్యం వ్యాపారులు అధిక ధరలకే అమ్మకాలు చేస్తున్నడంతో కొనలేని నిరుపేదలు అర్ధ బియ్యాన్ని కొనుగోలు చేసి కడుపు నింపుకోవాల్సి వస్తుంది. దీనికి కారణాలు ఏమిటి అనేది అందరి ఆలోచనగా ఉంది. సంబంధిత పౌరసరఫరాల శాఖఅధికారులుపట్టణాల్లోప్రజలకుఅందుబాటులోనే సబ్సిడీ సన్న బియ్యం అమ్మకాలు కేంద్రాలను ఏర్పాటు చేసి పేదల ఆర్థిక భారాన్ని తొలగించాల్సింది అవసరం ఉందని ప్రజానీకం అభిప్రాయాలను ఉన్నాయి.

## పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో ఎమ్మెల్యే కామినేని

**జన సముద్రం న్యూస్ ప్రతినిధి: పండు బాబు**
**ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం అక్టోబర్ 12:**

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ పల్లె పండగ - 3.0లి లో భాగంగా కలిదిండి మండలంలోని కోరుకొల్లు గ్రామములో 3 నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసారు.
అనంతరం గ్రామములో ప్రభుత్వం ద్వారా మంజూరైనా మైక్రోవాటర్ ఫిల్టర్ ను ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు , నియోజకవర్గ టిడిపి ఇంచార్జికొత్తానాగేంద్రకుమార్,ఎన్డీఏనాయకులు,ప్రజాప్రతినిధులుతదితరులుపాల్గొన్నారు.




# ఒంటిమిట్ట కోదండరాముడిని దర్శించుకున్న వెంకటగిరి మార్కెట్ చైర్మన్ మురుగన్



- కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి దర్శనం..
- ఆలయ శిల్పకళా వైభవంపై ప్రశంసలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ అక్టోబరు 12:**

రెండో భద్రాద్రిగా ప్రసిద్ధిగాంచిన ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారిని సోమవారం వెంకటగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పునుగోటి విశ్వనాథం నాయుడు (మురుగన్), ఆయన సోదరుడు రిటైర్డ్ హెడ్‌మాస్టర్ పునుగోటి సుబ్రమణ్యం నాయుడు తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం మురుగన్ మాట్లాడుతూ, కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వామివారి ఉచిత అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు తెలిపారు. ఒంటిమిట్ట ఆలయ పరిసరాల్లోని ఆధ్యాత్మిక వాతావరణం, అద్భుతమైన శిల్పకళా నైపుణ్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని కొనియాడారు. ఇలాంటి చారిత్రక, ఆధ్యాత్మిక క్షేత్రాన్ని దర్శించుకోవడం మరపురాని అనుభూతి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పునుగోటి సుబ్రమణ్యం నాయుడు కుటుంబ సభ్యులతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, మాజీ వార్డు సభ్యుడు సామల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ దేవి అలంకరణలో శ్రీ శ్రీ శ్రీ కండిగలమ్మ వారు

**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 12/ద్వారకాతిరుమల**



ద్వారకాతిరుమల మండలం గుండుగోలనుకుంట గ్రామంలో కొలువై ఉన్న గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ కండిగలమ్మ అమ్మవారి శరన్నవరాత్రులు మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన సోమవారం అమ్మవారు సర్వాభూషణ భూషితయై గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు.అమ్మవారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అమ్మవారి వారి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే కుంకుమ పూజలలో పాల్గొనడానికి భక్తులు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, అందరూ ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దేవస్థాన ధర్మకర్త చిలుకూరి ధర్మారావు తెలిపారు.ఉత్సవాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం లేదా పూజా కార్యక్రమాల సంప్రదింపుల కొరకు 8309310196 నెంబర్‌ను సంప్రదించవలసిందిగా నిర్వాహకులు కోరారు.

# నిర్బంధాలతో ఉద్యమాలను అణచలేరు.. ప్రజా పోరాటాన్ని ఆపలేరు





- మౌలాబీ, కౌశిక్ కుటుంబాలకు న్యాయం చేయాలి
- ఒంగోలు మహా ధర్నాలో పాల్గొన్న డాక్టర్ షేక్ మహబూబ్ వలి

**ఒంగోలు, అక్టోబర్ 12 (జన సముద్రం న్యూస్)**

మౌలాబీ, కౌశిక్ కుటుంబాలకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో సోమవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద నిర్వహించిన చలో ఒంగోలు కలెక్టరేట్ మహా ధర్నాలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి పాల్గొన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

మహా ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగను, బ్రదర్ సిరాజ్ ఆర్. రెహమాన్‌ను డాక్టర్ షేక్ మహబూబ్ వలి కలిసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో నిర్వహించిన కార్యక్రమానికి తన మద్దతు తెలిపారు.

అరెస్టులు, నిర్బంధాలతో పోరాటాన్ని ఆపలేరు

గత 48 గంటలుగా పలు ఆటంకాలు ఎదురైనప్పటికీ, పోలీసుల అరెస్టులు, నిర్బంధాలను అధిగమిస్తూ ముస్లిం మైనార్టీ సంఘాలు, వివిధ ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహా ధర్నాకు తరలివచ్చారు. వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యంతో ధర్నా విజయవంతమైంది.

ప్రజాస్వామ్య దేశంలో బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ప్రజల గొంతును అణచివేసేందుకు చేసే ప్రయత్నాలు న్యాయం కోసం సాగించే ఉద్యమాలను ఆపలేవని నాయకులు పేర్కొన్నారు.

మరణాల వెనుక వాస్తవాలు వెలుగులోకి రావాలి

తౌషిక్, మౌలాబీల మరణాలకు సంబంధించిన వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబాలకు న్యాయం అందించాలని కోరారు.

బాధిత కుటుంబాలకు న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని, సంబంధిత అధికారులు ఈ ఘటనలపై సమగ్రంగా స్పందించి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

న్యాయం కోసం గొంతెత్తే ప్రజలను నిర్బంధాలతో భయపెట్టలేరని, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాలకు అండగా నిలుస్తామని డాక్టర్ షేక్ మహబూబ్ వలి పేర్కొన్నారు.

# శ్రీ గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారు



**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 12/ద్వారకాతిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా, నేత్రపర్వంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన సోమవారం అమ్మవారు శ్రీ గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు అభయమిస్తూ దివ్య దర్శనమిచ్చారు.ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక విశేష పూజలు, కుంకుమార్చన మరియు చండి హోమం వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారి కృపకు పాత్రులై, తీర్థప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు.అలాగే, ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన భజన కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తుల నామస్మరణతో ఆలయ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు మరియు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చే వర్చువల్ గా ఆత్మకూరులో నాలుగు లైన్ల బైపాస్ రహదారి ప్రారంభోత్సవం

**నెల్లూరు, అక్టోబర్ 12, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

మంగళవారం ఉదయం 10.00 గంటలకు ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన బైపాస్ రహదారిని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వర్చువల్ గా ప్రారంభిస్తారు.

# శ్రీశ్రీ జ్వాలాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.

## మెటల్ షీట్ మండపం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి ఆనం.



**నెల్లూరు, అక్టోబర్ 12, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఆత్మకూరు పట్టణంలోని శ్రీశ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో ఆదివారం రాత్రి నిర్వహించిన మెటల్ షీట్ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శ్రీశ్రీ జ్వాలాముఖి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.

ఆలయ సౌకర్యాల అభివృద్ధిలో భాగంగా భక్తుల సౌకర్యార్థం, ఆలయ అభివృద్ధి నిమిత్తం దాతల సహకారంతో సుమారు రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన మెటల్ షీట్ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, అర్చకులు మంత్రివర్యులకు స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో వేంకటేశ్వర స్వామి ఆలయాల నిర్మాణానికి నిర్ణయం : మంత్రి ఆనం







- ఒక్కో ఆలయానికి రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు కేటాయింపు
- 2028 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 5,000 నూతన ఆలయాల నిర్మాణమే లక్ష్యం
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**నెల్లూరు, అక్టోబర్, 12, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

రాష్ట్రంలోని 175 శాసనసభ నియోజకవర్గాల్లో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాలు లేని ప్రాంతాలను గుర్తించి, ఒక్కో నియోజకవర్గంలో ఒక ఆలయాన్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు.

ఆయా ప్రాంతాల్లోని స్థలం, పరిస్థితులను బట్టి ఒక్కో ఆలయ నిర్మాణానికి రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు కేటాయించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన లక్ష్యం మేరకు 2028 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 5,000 నూతన దేవాలయాల నిర్మాణానికి లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.

సోమవారం ఉదయం పొదలకూరు మండలం మహమ్మదాపురం గ్రామంలో దాత పూండ్ల వెంకురెడ్డి సహకారంతో నిర్మించనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి సోమవారం నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు మంత్రికి ఘనస్వాగతం పలికారు.

**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,**

రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు దేవాదాయ శాఖ తరపున ఇప్పటికే సుమారు రూ.14.50 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. కామన్ గుడ్ ఫండ్, ధూపదీప నైవేద్య పథకం, శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయాలకు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.

ముత్తుకూరు మండలం కృష్ణపట్నం పోర్టు పరిధిలోని రెండు పురాతన ఆలయాల పునర్నిర్మాణానికి భారత పురాతత్వ శాఖ (ఏఎస్ఐ) అధికారుల సహకారంతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో కలిసి ప్రణాళికలను పరిశీలించి, ఆమోదం అనంతరం నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆర్థిక వనరులు ఉన్న ఆలయాల్లో భక్తులకు అన్నప్రసాదం అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 151 ఆలయాల్లో అన్నప్రసాద వితరణ ప్రారంభించగా, 51 ఆలయాల్లో నిత్య అన్నప్రసాదం కొనసాగుతోందని పేర్కొన్నారు. గత ఏడాదిన్నర కాలంలో సుమారు మూడు కోట్ల మంది భక్తులు ఆలయాల్లో అన్నప్రసాదం స్వీకరించినట్లు వివరించారు.

అర్చకుల జీతభత్యాలు, వేద పండితుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. వేద విద్యను అభ్యసించి సర్టిఫికెట్ పొందిన వారికి ఉపాధి లభించే వరకు నెలకు రూ.3,000 చొప్పున మూడేళ్ల పాటు సంభావన అందిస్తున్నట్లు, ఇప్పటికే 600 మందికి ఈ సహాయం అందుతోందని వివరించారు. వైదిక శాస్త్రాలు, వేద పండితులు, సనాతన ధర్మం, హిందూ సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ మహమ్మదాపురంలో దాత పూండ్ల వెంకటరెడ్డి సుమారు రూ.2 కోట్ల వ్యయంతో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. ఆలయ ప్రాంగణంలో మరో భవన నిర్మాణానికి కామన్ గుడ్ ఫండ్ ద్వారా రూ.50 లక్షలు కేటాయించేందుకు మంత్రి సంసిద్ధత వ్యక్తం చేసినట్లు తెలిపారు.

గ్రామంలోని హైస్కూల్ అభివృద్ధికి సీఎస్ఆర్ నిధుల కింద రూ.50 లక్షలు సమకూర్చినట్లు, పాఠశాలకు అవసరమైన అదనపు మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో వేంకటేశ్వర స్వామి ఆలయాల నిర్మాణానికి రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు కేటాయించాలనే నిర్ణయాన్ని స్వాగతించారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని ఆలయాలకు ఇప్పటికే రూ.14.50 కోట్లు మంజూరయ్యాయని, మరో రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు నిధుల ప్రతిపాదనలు ప్రక్రియలో ఉన్నాయని తెలిపారు. ఈ నిధులు కూడా మంజూరవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్లటూరు విజయ పరంపర కొనసాగుతుంది.

## రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనర్సయ్య..

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 12:**

రాజపేట జనసేన పార్టీ పార్లమెంట్ కోఆర్డినేటర్ గా ఎల్లాటూరు శ్రీనివాసరాజు విజయ పరంపర కొనసాగడం తధ్యమని రాజంపేట నియోజవర్గం సీనియర్ నాయకుడు మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య అన్నారు. సోమవారం రాజంపేట ఎల్లట్టూరుభంలో జరిగిన ఎల్లట్టూరు బ్రదర్స్ అభినందన సభలో ఆయన ప్రసంగించారు. శ్రీనివాసరాజును పార్లమెంట్ కోఆర్డినేటర్ గా, శ్రీనివాసరాజు తమ్ముడు ఎల్లటూరు శివరామరాజు అసెంబ్లీ కోఆర్డినేటర్ గా నియమించినందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రతినెల లక్షలాది రూపాయలు జీతం వచ్చే ఉన్నత ఉద్యోగాన్ని వదులుకొని, జనసేన పార్టీలో చేరిన మిత్రులు శ్రీనివాస రాజుకు ఆయన అభినందనలు తెలిపారు. అసెంబ్లీ పరిధిలోని ఆరు మండలాల్లో మారుమూల గ్రామాలను ఎంచుకొని మౌలిక వసతుల కల్పనకు ఆయన అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన అన్నారు. ఇందుకు ఉదాహరణగా సిద్ధవటం మండలంలోని మట్టి రోడ్డు లేని కడ పాయపల్లి గ్రామానికి సిమెంటు రోడ్డు వేసి కొండల కింద





గ్రామాల ప్రజలకు రోడ్డు వేసిన ఘనత శ్రీనివాసరాజు దని ఆయన ప్రశంసించారు. మీదుర్గ పరిధిలో జనసేన పార్టీని మారుమూల గ్రామాలకు తీసుకెళ్లి యువకులను గ్రామీణ ప్రాంత మహిళలను ఆయన వారి ప్రధాన సమస్యల అధిక ప్రాధాన్యత ఇచ్చి సమస్యల పరిష్కారం చేయడం జరిగిందన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ జనసేన పార్టీకి రాజంపేట పట్టణంలోనే కాకుండా నియోజకవర్గంలో ఒక ప్రధాన భూమిక నిర్వహించడం జరిగిందన్నారు. జనసేన రాజు నిస్వార్థంగా చేస్తున్న ఈ సేవల వలన ఆ పార్టీకి ఎన్నెలేని పేరు ప్రతిష్టలు రావడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన విజయపరంపర కొనసాగుతుందని జనసేన పార్టీలో ఆయన స్థానం సుస్థిరంగా మారిందని ఇది ఆయన చేసిన సేవలు సాధ్యమైందని వెంకట నరసయ్య ప్రశంసించారు. పదవులు పొందిన వెల్లటూరు శ్రీనివాసరాజును ఆయన తమ్ముడు శివరామరాజును శాలువా కప్పి గజమాలతో సత్కరించారు సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మామిళ్ళ ఈశ్వరయ్య రాజంపేట పార్లమెంట్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు పుత్త రామచంద్రయ్య ఉన్నం కిరణ్ స్వామి, పామూరు సుబ్రహ్మణ్యం డాక్టర్ శివకుమార్ రఘునాథరెడ్డి సయ్యద్ చాంద్ భాషా ఖడ్గం రామ్మోహన్ నాయుడు ఆడిటర్ పుత్త శివానంద రాయల్, మొట్టమరాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం క్లస్టర్ హైరింగ్ సెంటర్లు..!

## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి







**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 12**

రైతుల పాలిట నేస్తం క్లస్టర్ హైరింగ్ సెంటర్లు అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో డీఆర్డీఏ వారి అయిన ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజింగ్ ప్రాజెక్ట్ ద్వారా రైతుల కోసం అందుబాటులో తీసుకొచ్చిన సీ.ఎహెచ్.సీ కు సంబంధించిన నూతన ట్రాక్టర్, ఇతర వ్యవసాయ పనిముట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..,

తక్కువ మొత్తంలో పరికరాలను అద్దెకు ఇచ్చి.., చిన్న, సన్నకారు రైతులకు వెన్నుదన్నుగా సి.హెచ్.సి సెంటర్లు నిలుస్తున్నాయన్నారు. ఈ సెంటర్లును రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుత రోజుల్లో వ్యవసాయం మొత్తం యాంత్రీకరణ వైపు పరివర్తనం చెంది, కౌలు రైతులకు భారంగా మారిందని.., ట్రాక్టర్, ట్రక్కు, రోటవేటర్, పవర్ వేటర్ వంటివి పలు వ్యవసాయ పనిముట్లు రైతులకు తక్కువ ధరకు అద్దెకు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రంగారెడ్డి, ఎఫ్.పీ.వో సిసి గురవయ్య, సీసీ లాలు, ఎంఎస్ ప్రెసిడెంట్ అనుషా, వీవోఏలు, రైతు మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా "నమో సేవా గాథ" బుర్రకథ కార్యక్రమాలు





**జనసముద్రం న్యూస్ కైకలూరు నియోజకవర్గం ప్రతినిధి:**
**పండు బాబు ఏలూరు జిల్లా**
**కైకలూరు నియోజకవర్గం అక్టోబర్ 12:**

ముదినేపల్లి మండలంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవా ప్రస్థానం, దేశాభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు "నమో సేవా గాథ" బుర్రకథ కార్యక్రమాలు నిర్వహించారు.

ముదినేపల్లిసంతమార్కెట్‌లో,అలాగేసింగరాయపాలెంచే వూరుపాలెం కూడలి సెంటర్‌లో కళాకారులు బుర్రకథ రూపంలో ప్రజలకు వివరించారు. ప్రజాసేవ, దేశాభివృద్ధి,సంక్షేమ పథకాల ప్రాధాన్యతను కళారూపం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లిన ఈ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

ఈ కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ, ముదినేపల్లి మండల అధ్యక్షురాలు శ్రీమతి సత్యవోలు నాగలక్ష్మి, కొల్లిపర నాగరాజు, నీలం మల్లేశ్వరరావు, మొవ్వ ఫణి, నచ్చిరెడ్డి వెంకన్న, బండారు పాండురంగారావు, వత్తుమిల్లి ప్రసాద్, వాలిశెట్టి నాగజ్యోతి,అల్లు అరవింద్ తదితరులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వెల్దుర్తి వారియర్స్‌కు 23 పరుగుల విజయం

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 12**




సోమవారంరోజు మధ్యాహ్నం జరిగిన మ్యాచ్-25లో వెల్దుర్తి వారియర్స్ జట్టు, ఓబి పాల్లె విక్టర్ లయన్స్ దుర్గి జట్టుపై 23 పరుగుల తేడాతో విజయం సాధించింది. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎర్రబోతుల శీనువాసరావు టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు.

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన వెల్దుర్తి వారియర్స్ జట్టు, 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 124 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఓబి పాల్లె విక్టర్ లయన్స్ దుర్గి జట్టు 20 ఓవర్లలో 101 పరుగులకే ఆల్ ఔట్ అయింది. దీంతో వెల్దుర్తి వారియర్స్ జట్టు 23 పరుగుల విజయాన్ని నమోదు చేసింది.

ఈ మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వెల్దుర్తి వారియర్స్ క్రీడాకారుడు మహమ్మద్ అలీని మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపిక చేశారు. మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మల్లేశ్వరి మధుయాదవ్ ఆయనకు బహుమతి అందజేశారు.

# బాల్యవివాహాలను ఆపుదాం..

# బాలికల హక్కులను కాపాడుదాం




**జనసముద్రం న్యూస్ / ఏలూరు జిల్లా/అక్టోబర్ 12**

ఏలూరు జిల్లా అల్లూరి సీతారామరాజు స్టేడియం వద్ద సోమవారం బాల్యవివాహాల వ్యతిరేకంపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు.చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (క్రాఫ్) జిల్లా కోఆర్డినేటర్ రొంపిచర్ల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాల్యవివాహ నిరోధానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 112కు లేదా వార్డు సెక్రటరీ, మహిళా సంరక్షణ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.రిటైర్డ్ హెడ్మాస్టర్ బి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... బాల్యవివాహం చట్టరీత్యా నేరమని, బాలికకు 18 ఏళ్లు, బాలుడికి 21 ఏళ్లు నిండాలని తెలిపారు. బాల్యంలో విద్య, ఆరోగ్యం కోల్పోకుండా ఉన్నత చదువులు చదవాలని సూచించారు.కమ్యూనిటీ సోషల్ వర్కర్ జి.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. నేరానికి పాల్పడితే రెండేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తారని తెలిపారు.కార్యక్రమంలో మహిళా సంరక్షణ అధికారి లక్ష్మీ ప్రసన్న, దేవరపల్లి రాజేష్ బాబు, నవీన్, ఫై జోన్, శేఖర్, సతీష్, మహేష్, సునీత, కవిత తదితరులు పాల్గొని బాల్యవివాహ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు.

# ఒంటిమిట్ట ఎంపీపీ చైర్మన్ లేదా జెడ్పిటిసి పదవికి తులసి వీర దిలీప్ అభ్యర్థన

**- 12 ఏళ్లుగా టీడీపీ బలోపేతానికి కృషి**
**9,600 సభ్యత్వాల నమోదులో కీలక పాత్రలిలి**
**- కష్టకాలంలోనూ పార్టీని వీడని నిబద్ధతగల కార్యకర్త**

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 12:**

రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం నడింపల్లి గ్రామపంచాయతీకి చెందిన తులసి వీర దిలీప్ గత 12 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఆదివారం నాడు స్థానిక హరిత హోటల్ లో జరిగిన తెలుగుదేశం పార్టీ మండల నాయకుల సమావేశంలో తులసి దిలీప్ తన అభిప్రాయాన్ని టిడిపి నాయకులకు తెలిపారు ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న ఐదేళ్ల కాలంలోనూ ఎదురైన ఇబ్బందులను అధిగమిస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారని. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పార్టీ కార్యక్రమాల విజయానికి తనవంతు కృషి చేశారని తెలిపారు.

పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా భాగస్వామ్యం

రాజంపేట నియోజకవర్గంలో మేడా విజయ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, బాదుడే బాదుడు, బాబు ష్యూరిటీభవిష్యత్తుకు గ్యారెంటీ, నిజం గెలవాలిలి వంటి కార్యక్రమాల్లో దిలీప్ చురుగ్గా పాల్గొన్నారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా నిర్వహించిన ఆందోళనలు, కొవ్వొత్తుల ర్యాలీలు, ఇతర పార్టీ కార్యక్రమాల్లోనూ పాల్గొని తన నిబద్ధతను చాటుకున్నారు.





9,600 సభ్యత్వాల నమోదులో కీలక పాత్ర

202426 టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేశారు. ఈ క్రమంలో సుమారు 9,600 సభ్యత్వాలు నమోదు చేయించడంలో చురుకైన పాత్ర పోషించారు. అలాగే ఒంటిమిట్ట మండల జడ్పిటిసి ఉప ఎన్నికల్లో స్వంత నిధులతో ప్రచారం నిర్వహించి, పార్టీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి విజయానికి కృషి చేశారు.

యువగళం, మహానాడు కార్యక్రమాల్లో సేవలు

నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా ఒంటిమిట్ట మండలంలోని వివిధ గ్రామాల నుంచి యువత, ప్రజలు, పార్టీ కార్యకర్తలను సమీకరించి కార్యక్రమం విజయవంతానికి కృషి చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ పర్యటనల సమయంలోనూ పార్టీ శ్రేణులను సమన్వయం చేశారు.

కడప మహానాడు కార్యక్రమానికి కార్యకర్తలను తరలించడంతోపాటువాలంటీర్‌గాసేవలందించారు.

ఎంపీపీ చైర్మన్ లేదా జడ్పిటిసి పదవికి అవకాశం కల్పించాలని వినతి

తన 12 ఏళ్ల పార్టీ సేవలను, రాజకీయ అనుభవాన్ని, కార్యకర్తలతో ఉన్న అనుబంధాన్ని పరిగణనలోకి తీసుకుని ఒంటిమిట్ట మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ ) చైర్మన్ లేదా మండల జడ్పిటిసి పదవికి అవకాశం కల్పించాలని తులసి వీర దిలీప్ పార్టీ నాయకత్వాన్ని వినమ్రంగా కోరుతున్నారు. పార్టీ అప్పగించే బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ మండలంలో టీడీపీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజాసేవకు అంకితమవుతానని ఆయన పేర్కొన్నారు.




**- కూటమి ప్రభుత్వంలో మహిళల అభ్యున్నతికే అత్యంత ప్రాధాన్యత**
**- మహిళా కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ యువనాయకులు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతి**

# మహిళా కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేసం.

**నెల్లూరు, అక్టోబర్ 12, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరులోని వేదాయపాళెం కార్యాలయంలో జరిగిన తెలుగుమహిళ సమావేశం సీఎం

చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని స్త్రీశక్తి, తల్లికివందనం, దీపం వంటి పథకాలను అమలు చేస్తోందనీ తల్లికి వందనం పథకంలో భాగంగా ఇంట్లో ఎంత మంది బిడ్డలు చదువుకుంటు,.అందరికీ సంబంధించి తల్లుల అకౌంట్లలో ఏడాదికి రూ.13 వేలు జమ చేస్తోందినారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో అమలవుతున్న తల్లికి వందనం పథకంతో డ్రాపవుట్లు తగ్గి బడికి వెళ్లే చిన్నారుల సంఖ్య పెరిగింది

దీపం పథకంలో భాగంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందుకుంటున్నారు. స్త్రీశక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్నారు.

సర్వేపల్లి నియోజకవర్గంలో సీఎస్ఆర్ నిధులతో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 1850 మంది విద్యార్థినులకు సైకిళ్లు అందించాం అదానీ ఫౌండేషన్ ఆద్వర్యంలో కృష్ణపట్నంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ అందిస్తున్నారు

ఏపీ వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలోనూ కసుమూరులో మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ నడుస్తోంది

పొదుపు మహిళలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం సహకారం అందిస్తోందనీ తెలిపారు.

# ఆత్మకూరులో రూ. 8.91 కోట్లతో నిర్మించిన స్వామి వివేకానంద మార్గ్ (నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు) సిద్ధం

**- నేడు (మంగళవారం) ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభోత్సవం**
**- ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నం సాకారం : మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**ఆత్మకూరు, అక్టోబర్ 12 : జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ఆత్మకూరు పట్టణ ప్రజల చిరకాల స్వప్నమైన నాలుగు లేన్ల బైపాస్ రహదారి నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. స్వామి వివేకానంద మార్గ్‌గా నామకరణం చేసిన ఈ ప్రతిష్టాత్మక రహదారిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఈనెల 13వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు వర్చువల్ విధానంలో ప్రారంభించి ప్రజలకు అంకితం చేయనున్నారు.

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ రహదారి నిర్మాణం చేపట్టారు.





ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నాబార్డ్ ఏపీయూఎఫ్ఐడీసీ నుడా నిధుల ద్వారా మొత్తం రూ. 8.91 కోట్ల వ్యయంతో ఎన్‌హెచ్-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు నాలుగు లేన్ల రహదారిని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేశారు. రహదారిపై సెంట్రల్ డివైడర్, మధ్యలో విద్యుత్ దీపాలు, సుందరీకరణలో భాగంగా మొక్కల పెంపకం వంటి పనులు చేపట్టడంతో ఈ మార్గం సరికొత్త శోభను సంతరించుకుంది. ఈ రహదారి అందుబాటులోకి రావడంతో ఆత్మకూరు పట్టణ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరనుందని మంత్రి ఆనం అభిప్రాయపడ్డారు.

ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మకూరు పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక సభ నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డిఈసందర్భంగా పిలుపునిచ్చారు.

# ఐ.ఎస్. జగన్నాథపురం లక్ష్మీనరసింహస్వామి ఆలయం అభివృద్ధి చెందాలి







**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**
**జీలుగుమిల్లి, అక్టోబర్ 12,**

ద్వారకాతిరుమల శ్రీ చిన్న వెంకన్న దేవస్థానం దత్తత ఆలయమైన ఐ.ఎస్. జగన్నాథపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం నిర్వహించిన సుదర్శన హోమంలో జనసేన నాయకులు గద్దమణుగు రవికుమార్, కరాటం సాయి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో మరింత అభివృద్ధి చెంది భక్తులకు కొంగుబంగారంగా విరాజిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు విజయం సాధించాలని ఆకాంక్షించారు.

పోలవరం నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. మహిమాన్వితమైన లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సుదర్శన హోమంలో పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు.



ఈ కార్యక్రమంలో తాటియాకులగూడెం భవాని మాల ధరించినటువంటి భక్తులు కూడా హాజరయ్యారు

# రూ.35 లక్షల సొంత నిధులతో మణికర్ణిక హిందూ స్మశానవాటిక నిర్మాణం!

**- కొప్పర్రు గ్రామ ప్రజల చిరకాల సమస్యకు శాశ్వత పరిష్కారం**

**- ప్రజా అవసరాన్ని గుర్తించి సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పోలిశెట్టి శ్రీనివాస్‌పై ప్రశంసల జల్లు**

**- ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్**







నరసాపురం అక్టోబర్ 12 జనసముద్రం
పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతూ, గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పేర్కొన్నారు. నరసాపురం మండలం కొప్పర్రు గ్రామంలో జనసేన సీనియర్ నాయకులు పోలిశెట్టి శ్రీనివాస్ తన సొంత నిధులతో రూ.35 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 'మణికర్ణిక హిందూ స్మశానవాటిక' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం ఆయన పాల్గొన్నారు.

కీర్తిశేషులు పోలిశెట్టి గోపాలకృష్ణ గోఖలే జ్ఞాపకార్థం నిర్మించిన ఈ స్మశానవాటికను ప్రారంభించి, గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

**గ్రామ ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం**

కొప్పర్రు గ్రామంలో దహన సంస్కారాల నిర్వహణ సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన పోలిశెట్టి శ్రీనివాస్, ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో ముందుకు వచ్చారు. ప్రజల జీవితాల్లో అత్యంత సున్నితమైన సందర్భమైన అంత్యక్రియల సమయంలో కుటుంబ సభ్యులు, బంధువులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఆలోచనతో రూ.35 లక్షల సొంత నిధులను వెచ్చించి స్మశానవాటిక నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా చేపట్టిన ఈ నిర్మాణం కొప్పర్రు గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా నిలవనుంది. కుటుంబంలో ఎవరైనా మరణించిన సమయంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు తగిన స్థలం, అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండటం ప్రజలకు ఎంతో ఊరటనిచ్చే అంశం. ఈ నేపథ్యంలో మణికర్ణిక హిందూ స్మశానవాటిక నిర్మాణం గ్రామానికి ఒక ముఖ్యమైన సేవా కార్యక్రమంగా నిలిచింది.

**గోఖలే జ్ఞాపకార్థం సేవా స్మారకం**

కీర్తిశేషులు పోలిశెట్టి గోపాలకృష్ణ గోఖలే జ్ఞాపకార్థం ఈ స్మశానవాటికను నిర్మించడం విశేషం. తమ కుటుంబ సభ్యుని జ్ఞాపకాలను ప్రజాసేవతో ముడిపెడుతూ, గ్రామ ప్రజలకు ఉపయోగపడే శాశ్వత నిర్మాణాన్ని అందుబాటులోకి తీసుకురావడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. సాధారణంగా వ్యక్తుల జ్ఞాపకార్థం చేపట్టే కార్యక్రమాలుఒకపరిమితవర్గానికే ఉపయోగపడేలా ఉంటాయి. అయితే, ప్రజలందరికీ అవసరమైన సదుపాయాన్ని నిర్మించడం ద్వారా పోలిశెట్టి శ్రీనివాస్ సమాజానికి ఉపయోగపడే విధంగా తన వంతు బాధ్యతను నిర్వర్తించారు. ఈ నిర్మాణం కొప్పర్రు గ్రామ ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

**పోలిశెట్టి శ్రీనివాస్ సేవాభావం అభినందనీయం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోలిశెట్టి శ్రీనివాస్ నిరంతరం తపనతో ముందుకు సాగుతున్నారని కొనియాడారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం, స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.

గ్రామ ప్రజలకు ఎంతో అవసరమైన స్మశానవాటిక నిర్మాణం కోసం రూ.35 లక్షల భారీ మొత్తాన్ని సొంతంగా వెచ్చించడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ప్రజల సున్నితమైన అవసరాన్ని గుర్తించి, ఎలాంటి ఆటంకాలు లేకుండా ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన పోలిశెట్టి శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

సమాజంలో ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే పనులు చేపట్టడం ద్వారా ప్రజలకు మేలు చేయవచ్చని, ఇలాంటి కార్యక్రమాలు ఇతరులకు కూడా స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులతో పాటు సామాజిక బాధ్యత కలిగిన నాయకులు, దాతలు భాగస్వాములు కావడం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం

గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలతో పాటు, అంత్యక్రియల నిర్వహణకు అనువైన స్మశానవాటికలు కూడా అత్యంత అవసరం. ఇలాంటి సదుపాయాలు అందుబాటులో లేకపోతే ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా కుటుంబాల్లో విషాదం నెలకొన్న సమయంలో సదుపాయాల కొరత మరింత సమస్యగా మారుతుంది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కొప్పర్రు గ్రామంలో మణికర్ణిక హిందూ స్మశానవాటికను నిర్మించడం గ్రామాభివృద్ధిలో ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, దాతలు, స్థానిక నాయకులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారాలు సాధ్యమవుతాయని ఈ కార్యక్రమం చాటిచెబుతోంది. ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టే సేవా కార్యక్రమాలు గ్రామాల్లో సామాజిక ఐక్యతను పెంపొందించడంతో పాటు, పరస్పర సహకార భావనను బలోపేతం చేస్తాయి. కొప్పర్రులో నిర్మించిన ఈ స్మశానవాటిక కూడా అలాంటి సామాజిక బాధ్యతకు ప్రతీకగా నిలవనుంది.

**ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమం**

ఆదివారం కొప్పర్రు గ్రామంలో నిర్వహించిన మణికర్ణిక హిందూ స్మశానవాటిక ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పాల్గొని నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నరసాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా రూ.35 లక్షల సొంత నిధులతో స్మశానవాటికను నిర్మించిన పోలిశెట్టి శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు. గ్రామానికి అవసరమైన సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం పట్ల స్థానికంగా సానుకూల స్పందన వ్యక్తమైంది.

**ప్రజల గుండెల్లో నిలిచే సేవా కార్యక్రమం**

ప్రజాసేవ అంటే కేవలం మాటలకే పరిమితం కాకుండా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఆచరణలో కృషి చేయడమేనని కొప్పర్రులో నిర్మించిన మణికర్ణిక హిందూ స్మశానవాటిక మరోసారి గుర్తుచేస్తోంది. రూ.35 లక్షల సొంత వ్యయంతో చేపట్టిన ఈ నిర్మాణం గ్రామ ప్రజలకు అవసరమైన సదుపాయాన్ని అందించడమే కాకుండా, సామాజిక బాధ్యతకు ఒక ఉదాహరణగా నిలవనుంది.

కీర్తిశేషులు పోలిశెట్టి గోపాలకృష్ణ గోఖలే జ్ఞాపకార్థం నిర్మించిన ఈ స్మశానవాటిక ద్వారా వారి జ్ఞాపకాలు ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమంతోఎ ముడిపడనున్నాయి. కొప్పర్రు గ్రామ ప్రజలకు దహన సంస్కారాల సమయంలో ఎదురయ్యే ఇబ్బందులకు ఉపశమనం కలిగించే ఈ నిర్మాణం, గ్రామ అభివృద్ధి పట్ల వ్యక్తిగత సేవాభావం ఎంతటి మార్పును తీసుకురాగలదో చాటిచెప్పే కార్యక్రమంగా నిలిచింది.

# కారంపూడి సూపర్ కింగ్స్‌కు విజయం





జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 12

మాచర్ల: సోమవారంరోజు ఉదయం నెహ్రూ నగర్ లయన్స్ మాచర్ల, కారంపూడి సూపర్ కింగ్స్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో కారంపూడి సూపర్ కింగ్స్ జట్టు నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

ఈ మ్యాచ్‌ను పేరు వాల పుల్లారావు టాస్ వేసి ప్రారంభించారు. టాస్ గెలిచిన నెహ్రూ నగర్ లయన్స్ మాచర్ల జట్టు మొదట బ్యాటింగ్ చేసి, 20 ఓవర్లలో 95 పరుగులకే ఆలౌట్ అయింది.

అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కారంపూడి సూపర్ కింగ్స్ జట్టు 11.4 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 97 పరుగులు చేసి లక్ష్యాన్ని సాధించింది. ఈ విజయంలో ప్రధాన పాత్ర వహించిన కారంపూడి సూపర్ కింగ్స్ ఆటగాడు రమేష్ యాదవ్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యారు.

విజేత జట్టు ఆటగాడు రమేష్ యాదవ్‌కు ఎస్సీ కార్పొరేషన్ సభ్యులు సాతులూరి కుమార్ బహుమతి అందజేశారు. మ్యాచ్‌ను ప్రేక్షకులు ఉత్సాహంగా తిలకించారు.

# ఈ నెల 18న జరుగనున్న తెలుగు సినీ పాటల పోటీలు

## పాటల పోటీల కరపత్రాలను ఆవిష్కరించిన కమిటి సభ్యులు



జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 12.

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని శ్రీ శివరంజని కళాపరిషత్ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో ఈ నెల 18న తెలుగు సినీ పాటల పోటీలు నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు పాటల పోటీలకు సంబంధించిన కరపత్రికను సోమవారం ఆవిష్కరించారు. కళా పరిషత్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ముటుకుల కమలహాసన్ రావు, సభ్యులు మాట్లాడుతూ, పోటీలలో మొదటి బహుమతిగా రూ.5,000, రెండు రూ.3,000, మూడో రూ.2,000 అందించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే 10 ప్రోత్సాహక బహుమతులు రూ.500 చొప్పున ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

పోటీల్లో పాల్గొనేవారు సోలో పాటలు మాత్రమే పాడాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు కన్వీనర్ మహేష్ 7337289237 ఫోన్ నెంబర్ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివరంజని కళాపరిషత్ సభ్యులు పెద్ద కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, భాషా పాల్గొన్నారు.

# పేదలకు సొంతింటి కల సాకారం: మంత్రి నారాయణ





**- 332 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు, చీరలు పంపిణీ చేసిన మంత్రి నారాయణ దంపతులు**

**- గత వైసీపీ ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసింది..మంత్రి నారాయణ ధ్వజం**

**- మార్చి 31 నాటికి టిడ్కో ఇళ్ల పూర్తి లక్ష్యం: మంత్రి నారాయణ**

**- వైసిపి గొడ్డలి పార్టీ పై తీవ్ర విమర్శలు చేసిన మంత్రి**

నెల్లూరు, అక్టోబర్ 12, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నెల్లూరులో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అత్యంత పారదర్శకంగా హై-క్వాలిటీ ఇళ్లను అందిస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ముందుగా నెల్లూరు వెంకటేశ్వరపురంలో జరిగిన టిడ్కో గృహాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి నారాయణ వారి సతీమణి పొంగూరు రమాదేవికి పూలవర్షం కురిపించి స్థానిక ప్రజాలు నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం టిడ్కో ఇళ్లను గృహప్రవేశం చేసి ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ గొడ్డలి పార్టీ ప్రభుత్వం వచ్చి గతంలో తాము శాంక్షన్ చేసిన 7 లక్షల ఇళ్లను 2,61,000కి కుదించి, రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిందని, కేంద్రం డబ్బులు ఇస్తామన్నా ఇళ్లు కట్టకుండా వెనక్కి పంపి ఇళ్లను, కలర్స్‌ను సర్వనాశనం చేసిందని మంత్రి నారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిగిలిన పనుల కోసం అదనంగా 4,500 కోట్లు కేటాయించి, వచ్చే మార్చి 31 నాటికి ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు హ్యాండ్‌ఓవర్ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ క్రమంలోనే నెల్లూరు నగరంలో వెంకటేశ్వరపురం, అల్లీపురం, అక్కచెరువుపాడు, కల్లూరుపల్లి ప్రాంతాల్లో గతంలో రద్దై ఖాళీగా ఉన్న ఫ్లాట్లను గుర్తించి, నేడు మొత్తం 332 మంది లబ్ధిదారులకు సుమారు 35 కోట్ల విలువైన ఇళ్ల పట్టాలతో పాటు మిఠాయిలు, చీరలు పంపిణీ చేశారు. ఇందులో నగరపాలక సంస్థ తరపున 155 ఇళ్లను పూర్తిగా ఉచితంగా ఒక్క రూపాయి కాంట్రిబ్యూషన్ లేకుండా అందిస్తుండగా, మెప్మా పరిధిలోని తొలి విడత 177 ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల వాటాగా కేవలం 85 లక్షలు చెల్లించారని, వీరికి 8 కోట్ల రుణాలు త్వరలోనే ఇప్పించి ఒక్కో యూనిట్ విలువ12 లక్షలతో పూర్తి చేయిస్తామని వెల్లడించారు. ఇప్పటివరకు నెల్లూరు అర్బన్ లోకల్ బాడీ పరిధిలో 1,724 మందికి రుణాల మంజూరు పూర్తికాగా, మిగిలిన 1,156 ఖాళీ ఫ్లాట్లను కూడా ఎన్ఎంసీ, మెప్మా సమన్వయంతో అర్హులకు పారదర్శకంగా కేటాయిస్తామని, అలాగే 900 కోట్లతో పాఠశాలలు, ఆసుపత్రులు, కమ్యూనిటీ హాల్స్ మరియు నెల్లూరు కార్పొరేషన్‌లో 23 స్కూళ్లను హై-క్వాలిటీతో అభివృద్ధి చేసే పనులు ముమ్మరంగా సాగుతున్నాయని మంత్రి తెలిపారు. తన తండ్రి ప్రైవేట్ బస్ కండక్టర్ అని, హరినాథపురంలోని పూరి గుడిసెలో కష్టపడి చదువుకున్న తనకు పేదల కష్టాలు పూర్తిగా తెలుసునని, అందుకే పేదలకు ఏ విషయంలోనూ అన్యాయం జరగకుండా విదేశీ షీర్‌వాల్ టెక్నాలజీతో, ఏ-గ్రేడ్ టైల్స్, గ్రానైట్, కబోర్డ్స్, టీక్ వుడ్ డోర్లు మరియు కోటి రూపాయలతో ప్రత్యేక పార్కులతో హై-క్వాలిటీ ఇళ్లను కట్టిస్తున్నామని పేర్కొంటూ రేపు సాయంత్రంలోపు కాంపౌండ్ లోపల చెత్తను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిట్కో ఎండి సునీల్ కుమార్ రెడ్డి,మేయర్ దేవరకొండ సుజాత,కమిషనర్ నందన్,డిప్యూటీ డైరెక్టర్ మాధురి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ,మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి, మెప్మా పిడి కిరణ్,నేతలు జహీర్,జమీర్,తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మ నాయుడు జిల్లా పరిషత్ స్కూల్ నందు జరిగిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ ఆటల పోటీలు









జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,
కారంపూడి, అక్టోబర్ 12;

మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండల కేంద్రంలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ స్కూల్ నందు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ ఆటల పోటీలు సోమవారం జరిగాయి. ఈ పోటీలకు కారంపూడి తెలుగుదేశం పార్టీ నాయకులు పంగులూరు అంజయ్య, చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ మరియు పలువురు నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేసి పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

# సర్వోదయను వ్యాప్తి చేయండి

## ఉమ్మడి విశాఖ జిల్లా కమిటీకి దిశానిర్దేశం చేసిన జాతీయ నాయకులు



జనసముద్రం న్యూస్,ద్వారకానగర్,
విశాఖపట్నం,అక్టోబర్13,

సర్వోదయ(సర్వ్ సేవా సంఘ్)కార్యాచరణను దేశ వ్యాప్తంగా ఉన్న సర్వోదయ కమిటీలకు తెలియజేసే కార్యక్రమంలో భాగంగా జాతీయ సర్వోదయ(సర్వ్ సేవా సంఘ్)ట్రస్టీ గుజరాత్ తెలంగాణ ఛత్తీస్గఢ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇంచార్జి షేక్ హుస్సేన్ ఆంధ్రప్రదేశ్ సర్వోదయ అధ్యక్షులు రాంబాబు నాయుడు తూర్పు గోదావరి జిల్లా కార్యక్రమాన్ని ముగించుకొని విశాఖపట్నం లో ఉమ్మడి విశాఖ జిల్లా (అనకాపల్లి,విశాఖ) సర్వోదయ నాయకులు కార్యవర్గ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు,,ప్రతి నెల జిల్లా కమిటీ నాయకులు కార్యవర్గ సభ్యులు నిర్వహించవలసిన కార్యక్రమాలు పై చర్చించారు,, ఈ కార్యక్రమం లో విశాఖ అనకాపల్లి జిల్లా ల సర్వోదయ నాయకులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు,,త్రినాథ్, హేమ,శివజ్యోతి,నవరస రమణ మూర్తి,చంద్ర శేఖర్,గిరిధర్,మరియు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు,,

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram